రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

Bhavani Publication Trust
APTEL/2001/5268
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 331 | హైదరాబాద్ | ఆదివారం 10 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# మోడీనే అబద్ధాలు మానాలి



ప్రధాని మోడీ అబద్ధాలు చెప్పడం మానుకోకపోతే తాము నిజాలు చెబుతూనే ఉంటామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. దేశంలోనే అత్యధిక రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నడూ రైతుల బాధలను పట్టించుకోలేదని విమర్శించారు.

**రైతు ఆత్మహత్యలను బీజేపీ పట్టించుకోలేదు**

**అదానీ, అంబానీ మేలుకే నల్ల చట్టాలు**

**ముంబయిలో విలేకరుల సమావేశంలో మోడీపై రేవంత్ ఆగ్రహం**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
అదానీ, అంబానీలకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తెచ్చారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ముంబయిలో కర్నాటక డిప్యూటీ సీఎం శివకుమార్, మహారాష్ట్ర ముఖ్య నాయకులతో కలిసి రేవంత్ విలేకర్లతో మాట్లాడారు. మహారాష్ట్ర బీజేపీ నేతలు కొద్దిరోజులుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోడీ కూడా తెలంగాణలో కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్ధాలు చెప్పడం మొదలుపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అబద్ధాలు చెప్పడం మాని వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అందుకే తాను మహారాష్ట్ర ప్రజలకు తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు ముంబయి వచ్చినట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయని విమర్శించారు. తెలంగాణలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చామనీ, మాట ప్రకారం 25 రోజుల్లో 22,22,067 మంది రైతులకు రూ.17,869 కోట్లు మాఫీ చేశామని గుర్తు చేశారు. ఎవరికైనా వివరాలు కావాలంటే ఇచ్చేందుకు తాము సిద్ధమని సవాల్ విసిరారు. తెలంగాణ రైతుల విషయంలో మోడీ విమర్శలకు సరైన సమాధానం ఇచ్చామన్నారు. ఆ తర్వాత ఆయన తన ట్వీట్‌ను డిలీట్ చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మహాలక్ష్మీ పథకం ద్వారా రూ.500కే గ్యాస్ అందిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 50 లక్షల మంది 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నారని చెప్పారు. వరికి రూ.500 మద్దతు ధర అందిస్తున్నామనీ, కోటి 4 లక్షల మంది మహిళలు ఈ పది నెలల్లో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వినియోగించుకున్నారని వివరించారు. ఇందుకోసం రూ.3541 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం అందించిందని చెప్పారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టామన్నారు. 2025 జనగణనలో తెలంగాణ

- మిగతా 2వ పేజీలో



**వచ్చే ఎన్నికల్లో 100 శాతం**

# విజయం మనదే : కేసీఆర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గ నేతలతో సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని తన నివాసంలో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. ప్రభుత్వం అంటే అందర్నీ కాపాడాలని అన్నారు. సమాజాన్ని నిలబెట్టి నిర్మాణం చేయాలని.. అంతేతప్ప కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దని

- మిగతా 2వ పేజీలో

## దూకుడుమీదున్న టీమ్‌ఇండియా



8లో

## 30 ఏండ్లలో బీజేపీ కానీ శివసేన.. ఇప్పుడు కాంగ్రెస్ ఎలా అవుతుంది..



3

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు.. పితృస్వామ్య వ్యవస్థ అడ్డుకుంటే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు



3

## ఆకాశ నౌక.. పునరాగమనం!



3

## మహారాష్ట్రలో 29 సీట్లలో స్నేహపూర్వక పోటీ



3

# దొంగే దొంగ అన్నట్లు చంద్రబాబు తీరు..

## ట్విట్టర్ వేదికగా వైఎస్ జగన్ ఫైర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
దొంగే ఎదుటివారిని పట్టుకుని దొంగా అన్నట్టుగా చంద్రబాబుగారి తీరు ఉందని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ఆరోపించారు. – నలభై ఏళ్లుగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న చంద్రబాబు ఇప్పుడు కూడా అదే చేస్తూ ఎదుటివారి మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తన స్కాంలు బయటపడుతున్నాయని, తాను చేసిన అవినీతి బయటకు వస్తోందని, తన పాలనా వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతున్నారనే దురహంకారంతో ఒక నియంతలా వ్యవహరిస్తున్నారు. సామాజిక మాధ్యమాల వేదికగా గొంతు విప్పుతున్నవారిని, ముఖ్యంగా చంద్రబాబు తప్పులను నిలదీస్తున్న యువతను లక్ష్యంగా చేసుకుని చట్ట విరుద్ధంగా, అన్యాయంగా, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారు. తన అడుగులకు మడుగులొత్తే పోలీసులను వాడుకుంటూ వారిపై భౌతికదాడులు చేయిస్తూ, హింసిస్తున్నారు. ఇది ఆర్గనైజ్డ్ క్రైం కాదా? – అని ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ ప్రశ్నించారు. చంద్రబాబుగారి చేతిలోనే దాదాపుగా అన్ని పేపర్లు ఉన్నాయి. కాస్తోకూస్తో ప్రజాసమస్యలపై



గొంతు విప్పే టీవీలను కూడా వ్యవస్థీకృతంగా దెబ్బ తీశారు. కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చి వాటి ప్రసారాలను ప్రజలకు చేరనీయకుండా పలుమార్లు కట్ చేశారు. ఇక చంద్రబాబు కొరుకుడుపడనిది ఒకే ఒక్కటి. అదే సోషల్ మీడియా. అందుకే చంద్రబాబు ఇలా బరితెగిస్తున్నారు. ఇలా ఒక చేత్తో తన మీడియాను, మరో చేత్తో వ్యవస్థలను, ఆ వ్యవస్థల్లోని తన మనుషులను వాడుకుని నాలుగు దశాబ్దాలుగా చంద్రబాబు చేస్తున్న ఆర్గనైజ్డ్ క్రైమ్స్ చూస్తూనే ఉన్నాం. మరి ఆర్గనైజ్డ్ క్రైమ్స్‌కు పాల్పడుతున్నది ఎవరు? – అని చంద్రబాబు నిలదీశారు. – ప్రజలకు మంచి చేసి కాకుండా,

- మిగతా 2వ పేజీలో



# అవినీతిలో రేవంత్ బరితెగింపు

**నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ పనులు**

**మేఘా, రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కే ఎందుకు?**

**చెరిసగం పనులు అవినీతికి నిదర్శనం**

**బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాల్సిన కంపెనీకి పనులా?**

**సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపాటు**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియోజకవర్గంలోని నారాయణపేట–కొడంగల్ లిఫ్ట్ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్, మేఘా ఇంజినీరింగ్ సంస్థలకు కట్టబెట్టడంపై బీఆర్ఎస్ పార్టీ వరింగ్

- మిగతా 2వ పేజీలో

# నన్ను చంపినా పర్వాలేదు.. ప్రాణం పోయేదాకా వాళ్ల కోసమే పోరాడతా..

## పాడి కౌశిక్ రెడ్డి ఎమోషనల్

హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తలపెట్టిన నిరసన దీక్ష తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. రెండో విడుత దళిత బంధు రానివాళ్లతో దీక్షకు వెళ్తున్న సమయంలోనే.. అడ్డుకున్న పోలీసులు ఆయనను బలవంతంగా వాహనంలో ఎక్కించారు. ఈక్రమంలో జరిగిన తోపులాటలో పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురి చేశారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అక్కడ బెడ్ మీది నుంచే పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో ఎమోషనల్ కామెంట్స్ చేశారు. మీ మనశ్శాంతిని పొందేందుకు మీ కుటుంబానికి బీమా చేయించుకోండి. హుజురాబాద్‌లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దళితులకు

- మిగతా 2వ పేజీలో





## బైడెన్ వల్లే కమల ఓటమి

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్ ఓటమిపై అధ్యక్షుడు జో బైడెన్‌ను డెమోక్రాట్లు నిందిస్తున్నారు. అధ్యక్ష ఎన్నికల పోటీ నుంచి ఆలస్యంగా వైదొలగడమే ఎన్నికల్లో తమ పార్టీ ఓటమికి కారణమని ఆరోపిస్తున్నారు. 'బైడెన్ త్వరగా విరమించుకొని ఉంటే అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం ఇతర అభ్యర్థులూ పోటీ పడేవారు. ఈ పోటీలో కమల మెరుగ్గా నిలబడి మరింత బలమైన అభ్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో నిలబడేవారు' అని డెమోక్రటిక్ పార్టీ సీనియర్ నాయకురాలు నాన్సీ పెలోసీ ఆరోపించారు. 'బైడెన్ ఆరోగ్యంపై అమెరికా ప్రజలకు డెమోక్రాటిక్ పార్టీ అబద్ధాలు చెప్పింది. అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ నిర్వహించలేదు' అని మరో నేత బిల్ ఆక్‌మాన్ పేర్కొన్నారు. ట్రంప్‌తో జరిగిన మొదటి చర్చా కార్యక్రమంలో జో బైడెన్ విఫలమైన నాటి నుంచి ఆయన పోటీ నుంచి తప్పుకోవాలని డెమోక్రాటిక్ నేతలు కోరుతూ వచ్చారు. దీంతో తప్పనిసరై పోటీ నుంచి చివర్లో తప్పుకున్నారు.

## మోడీనే అబద్ధాలు మానాలి

(మొదటి పేజీ తరువాయి)

కులగణనను పరిగణనలోకి తీసుకోవాలని క్యాబినెట్‌లో తీర్మానం చేశామన్నారు. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉందనీ, దేశ గతిని మార్చిన ఎందరో మహానుభావులకు మహారాష్ట్ర గడ్డ జన్మనిచ్చిందని గుర్తు చేశారు. మహాత్మా జ్యోతిబాపూలే, బాలగంగాధర్ తిలక్, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి ఎందరో మహానుభావులు ప్రజల్లో చైతన్యం నింపి దేశానికి ఒక దారి చూపారని తెలిపారు. ఇంతటి ఘనత ఉన్న మహారాష్ట్ర ఎవరి చేతుల్లో వెళ్లకూడదన్నారు. మహారాష్ట్రకు రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు మోడీ గుజరాత్‌కు తరలించుకుని పోయారని చెప్పారు. మిమ్మల్ని మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

## విజయం మనదే : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. అధికారం ఇచ్చింది కూల్చడానికి కాదు.. నిర్మించడానికి అని తెలిపారు. మాకు మాటలు రావనుకుంటున్నారా.. ఇవాళ మొదలపెడితే రేపటి వరకు మాట్లాడతానని తెలిపారు. రౌడీ పంచాయితీలు చేయడం తమకు కూడా తెలుసని చెప్పారు. ప్రజలను కాపాడాల్సింది పోయి.. భయపెడతారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మీకు బాధ్యతను అప్పగించారు.. బాధ్యతాయుతంగా సేవ చేయాలని సూచించారు. అరెస్టులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ నాయకులు భయపడవద్దని.. మళ్లీ మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం మనదే విజయమని ధీమా వ్యక్తం చే శారు. కొత్త ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిపోయిందని తెలిపారు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు.

## అవినీతిలో రేవంత్ బరితెగింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బరితెగించి అవినీతికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. పొంగులేటికి చెందిన రాఘవ కంపెనీకి, మేఘా సంస్థకు ఈ టెండర్లు దకేలా చేయడమంటేనే 'నీకిది-నాకది' అని క్రోనీ క్యాపిటలిజానికి పాల్పడుతూ అధికారాన్ని దుర్వినియోగం చేయడమేనని అన్నారు. ఎల్‌అండ్‌టీ, ఎన్‌సీసీ లాంటి పెద్ద కంపెనీలకు టెండర్లు దకకుండా కావాలనే కుట్ర చేశారని ధ్వజమెత్తారు. ఎల్‌అండ్‌టీ, ఎన్‌సీసీ లాంటి సంస్థలను టెక్నికల్ రీజన్స్ పేరు చెప్పి డిస్‌క్వాలిఫై చేస్తున్న క్రమంలో ప్రజలు ఏమనుకుంటారోననే సోయి తప్పి సిగ్గులేకుండా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేఘా, రాఘవ సంస్థలకు ఈ ప్రాజెక్ట్‌ను కట్టబెట్టేందుకు రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. ఆ రెండు సంస్థలు కేక్‌ను పంచుకున్నట్టు 3.9 శాతం, 3.95 శాతం పంచుకునే విధంగా బిడ్‌లు వేయడంలో మతలబు ఏంటని ప్రశ్నించారు. ఇంత బరితెగించి అవినీతికి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



## రాజ కుటుంబానికి ఏటీఎం తెలంగాణ

మహారాష్ట్ర ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వసూళ్లకు పాల్పడుతున్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఆ పార్టీ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంలుగా మారాయని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అకోలాలో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన ప్రసంగించారు. 'ఎక్కడ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. ఆ రాష్ట్రం కాంగ్రెస్ రాజ కుటుంబానికి డబ్బులు అందించే ఏటీఎంగా మారిపోతుంది. ఇప్పుడు కాంగ్రెస్ రాజ కుటుంబానికి తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఏటీఎంలుగా మారిపోయాయి. మహారాష్ట్రలో ఎన్నికలు జరుగుతుంటే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ వసూళ్లకు పాల్పడుతున్నది. మహారాష్ట్రలో ఎన్నికల కోసం తెలంగాణ, కర్ణాటకలో వసూళ్లు రెట్టింపయ్యాయని ప్రజలు చెప్తున్నారు. కర్ణాటకలోని లిక్కర్ వ్యాపారుల నుంచి రూ.700 కోట్లు వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నాయి.' అని మోదీ ఆరోపించారు. ఎన్నికల్లో గెలిచేందుకే కాంగ్రెస్ పార్టీ ఇంత భారీ అవినీతికి పాల్పడుతున్నప్పుడు ఆ పార్టీ గెలిస్తే ఇంకెంత అవినీతి చేస్తుందో ఊహించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్రను కాంగ్రెస్ పార్టీకి ఏటీఎం కానివ్వబోమని అన్నారు. మహా వికాస్ అఘాడీ అంటే అవినీతి, డబ్బు తీసుకొని పోస్టింగ్‌లు ఇచ్చే వ్యాపారం చేసిందని దేశమంతా తెలుసని ఆరోపించారు. దళితుడు అయినందున, రాజ్యాంగాన్ని రచించిన కీర్తి దక్కినందుకే అంబేద్కర్ అంటే కాంగ్రెస్ రాజ కుటుంబానికి ద్వేషమని ఆయన పేర్కొన్నారు. ఓబీసీలు, దళితులు, ఆదివాసీల మధ్య గొడవపెట్టి ఓట్లు దండుకోవాలనేది కాంగ్రెస్ ఆలోచన అని అన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ కాంగ్రెస్‌కు తెలంగాణ రాష్ట్రం కొత్త ఏటీఎంగా మారిందని ప్రధాని మోదీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# నన్ను చంపినా పర్వాలేదు.. ప్రాణం పోయేదాకా వాళ్ల కోసమే పోరాడతా..

(మొదటి పేజీ తరువాయి)

రెండో విడత దళిత బంధు నిధులు ఇవ్వాలంటూ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన డిమాండ్ ఈ ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలోనే.. పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన చేతికి గాయమైంది. ఈ క్రమంలో ఆస్పత్రి బెడ్ మీది నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమోషనల్ కామెంట్స్ చేశారు. తనను చంపినా పర్వాలేదని.. తన ప్రాణం పోయే వరకు తన దళిత సోదరుల కోసం పోరాడతానంటూ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. అయితే.. హుజూరాబాద్ నియోజక వర్గంలో రెండో విడత దళిత బంధు రాని వాళ్ల కోసం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన దీక్షకు దిగేందుకు నిర్ణయించుకున్నారు. కాగా.. రెండో విడత దళిత బంధు రాని వాళ్లు తనకు దరఖాస్తు ఇవ్వాలని పాడి కౌశిక్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో చాలా మంది ఆయన నివాసానికి చేరుకున్నారు. దీంతో.. దరఖాస్తు ఇచ్చేందుకు వచ్చిన వారితో కలిసి పట్టణంలో ఉన్న అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యేతో సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నాయకులకు మధ్య వాగ్వాదం చెలరేగి.. తోపులాట జరిగింది. ఈ తోపులాటలో కౌశిక్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తన చేతికి గాయమవటమే కాకుండా ఆయనకు ఛాతీలో కూడా నొప్పి వచ్చింది. దీంతో.. ఆయనను పోలీసులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.



ఆస్పత్రిలో చేరిన పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎమోషనల్ కామెంట్స్ చేశారు. తన చేయి విరిగిపోయినా పర్వాలేదని.. తనను చంపినా పర్వాలేదని.. కానీ తన దళిత బిడ్డలకు మాత్రం దళితబంధు ఇవ్వకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. తెలంగాణలోని దళిత బిడ్డలకు కేసీఆర్ దళితబంధు ఇస్తే.. ఈ రేవంత్ రెడ్డి రూ.12 లక్షలు ఇస్తానని చెప్పి మోసం చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయమని అడిగితే ఈ విధంగా దాడులు చేస్తారా.. లాఠీఛార్జ్ చేస్తారా అంటూ నిప్పులు చెరిగారు. తనను హత్య చేసేందుకు కుట్ర చేశారని.. పోలీసుల కుట్రలను తన దళిత సోదరులు అడ్డుకున్నారని చెప్పుకొచ్చారు. ఆస్పత్రికి తీసుకెళ్లాలని దళిత సోదరులు పోలీసులతో కొట్లాడిన తర్వాతే తనను ఆస్పత్రికి తీసుకొచ్చారన్నారు. దళిత సోదరులే తన ప్రాణాల్ని కాపాడారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. "పోలీసులకు కూడా ప్రభుత్వం అన్యాయమే చేస్తోందని కదన్నా.. మీ కోసం కూడా మేమే కొట్లాడుతున్నాం కదన్నా.. అయినా సరే.. అదే ప్రభుత్వం మాట విని మీ తరపును పోరాడే మా మీద ఇంత దారుణంగా దాడి చేస్తారా అన్న.." అంటూ ఎమోషనల్ అయ్యారు కౌశిక్ రెడ్డి.

## దొంగే దొంగ అన్నట్లు చంద్రబాబు తీరు..

(మొదటి పేజీ తరువాయి)

మభ్యపెట్టి, మోసం చేసి, అబద్ధాలు ఆడి అధికారంలోకి రావాలని, అధికారంలో ఉంటే దాన్ని ఇలాగే నిలబెట్టుకోవాలన్నది చంద్రబాబు సిద్ధాంతం. దీనికోసం చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారు. దానికి రెక్కలుతొడిగి తన ఎల్లోమీడియా ద్వారా శరవేగంగా వ్యాపింపచేస్తారు. దానిపైనే వారి పార్టీ నేతలతో మాట్లాడిస్తారు. పనిలోపనిగా దత్తపుత్రుడిని, ఇతర పార్టీల్లో తనకు అనుకూలంగా ఉన్నవారిని కూడా దీనికి వాడుకుంటారు. ఆ తర్వాత డిబేట్లు చేయిస్తారు. దీనికి మరిన్ని అవాస్తవాలు జోడించి తన కుమారుడు లోకేష్ ద్వారా సోషల్ మీడియాలో విష ప్రచారం చేయిస్తారు. వాళ్లే ఆరోపణలు చేసి, వాళ్లే మీడియా ట్రయల్ చేసి, వాళ్లే దోషులెవరో నిర్ధారించి, వాళ్లే శిక్షలు విధిస్తారు. ఒక పథకం ప్రకారం, మాఫియా ముఠా మాదిరిగా చంద్రబాబు ఈ నేరాలు చేస్తూనే ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలను దెబ్బతీయడానికి, రాజకీయ ప్రత్యర్థుల వ్యక్తిత్వ హననానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మరి ఇది వ్యవస్థీకృత నేరం కాదా?%-% అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అయ్యా చంద్రబాబూ, మీ పార్టీ టీడీపీ అధికారిక సోషల్‌మీడియా అకౌంట్లో మీరే ఫేక్ న్యూస్‌పెట్టి, దాన్ని మీరే ప్రొపగండా చేసిన లేటెస్ట్ ట్వీట్‌ను రాష్ట్ర ప్రజలంతా గమనించారు. ఎప్పుడో రెండేళ్ల కిందట మా అమ్మ కారు టైర్ బరస్ట్ అయితే, అప్పటి వీడియోను ఇప్పుడు బయటకు తీసి, లేటెస్ట్‌గా ఇప్పుడే జరిగినట్టు, మీరు ట్వీట్‌లో పెడుతూ, నా తల్లిని నేను చంపాలని అనుకున్నానని సిగ్గుమాలిన వ్యక్తిత్వ హననానికి నువ్వు దిగావు. దీన్ని ఖండిస్తూ మా అమ్మ లేఖ రాస్తే దాన్నికూడా ఫేక్ లెటర్‌గా పేర్కొంటూ నువ్వు పబ్లిసైజ్ చేయడం సిగ్గుమాలిన చర్య కాదా? మళ్లీ మా అమ్మ సాక్షాత్తూ వీడియో మెసేజ్ కూడా ఇస్తూ మీ తీరును దుయ్యబట్టింది. ఇంతలా ఉద్దేశ పూర్వకంగా వ్యక్తిత్వ హననం చేసిన నిన్ను, నీ కొడుకును ఇదే పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదు? ఇలాంటివి శతకోటి. మీ ఏబీఎన్, మీ ఈనాడు, మీ టీవీ-5, మీ అనుకూల మీడియా ఎన్ని చేసినా పోలీసులు ఏనాడైనా చర్యలు తీసుకున్నారా? నువ్వు చేస్తే ఏదైనా మంచే! కాని నువ్వు చేసిన తప్పుడు పనులను, ప్రజా వ్యతిరేక చర్యలను ఎవరైనా ప్రశ్నిస్తే అది చెడు అవుతుందా? వారిపై కేసులుపెట్టి వారిని హింసించడం ధర్మమేనా? అని వైఎస్ జగన్ ప్రశ్నించారు.

## పోలీసుల నిర్లక్ష్యంతో కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు..

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పోలీసులు బాధ్యతాయుతంగా పని చేయకుంటే వారు చేసే తప్పుల వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇటీవల కాకినాడ జిల్లా తుని సమీపాన జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందిన ఘటన విషయంలో పోలీసులు అనుసరించిన తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రమాదంపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితుల తల్లిదండ్రులతో పోలీసులు వ్యవహరించిన తీరు ఆ కుటుంబాలను తీవ్ర మనస్తాపానికి గురి చేసిందన్నారు. తుని సమీపాన రోడ్డు ప్రమాదంలో మరణించిన భీమవరం ప్రాంత పొలిశెట్టి రేవంత్ శ్రీమురహరి, విజయవాడ వాసి నాదెండ్ల నిరంజన్ కుటుంబాల సభ్యులకు శనివారం మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయంలో పవన్ కల్యాణ్ ధైర్యం చెప్పారు.



మృతుల కుటుంబాలకు తన ట్రస్ట్ తరఫున రూ.2 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. పోలీసుల తీరుపై బాధిత కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పారు. కనీసం జవాబు చెప్పకపోగా పోలీసులు మాట్లాడిన తీరు బాగా లేదని అన్నారు. ప్రమాద కారకుడైన డ్రైవర్ మీద ఎందుకు కేసులు నమోదు చేయలేదని పోలీసులను ఆయన నిలదీశారు.

## వాడేసిన వంట నూనెతో బయోడీజిల్



వాడిన వంట నూనెతో బయోడీజిల్‌ను తయారు చేసే సరికొత్త పద్ధతిని అమెరికాలోని కాలిఫోర్నియా యూనివర్సిటీకి చెందిన రసాయన శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. వృథా వంటనూనె, సోడియం టెట్రామెథాక్సిబోరేట్ కలిపి ఈ బయోడీజిల్‌ను తయారు చేశారు. కేవలం గంట సేపటి లోపే బయోడీజిల్ తయారీ పూర్తవుతుందని చెప్పారు. కేవలం 40 డిగ్రీల ఉష్ణోగ్రతతో వేడి చేస్తే చాలని, నీటిని వేడి చేసే కంటే తక్కువ ఉష్ణోగ్రత సరిపోతుందని తెలిపారు. ఈ బయోడీజిల్ తయారీకి రీఫైనరీలు కూడా అవసరం లేదని, సులువుగా తయారుచేయవచ్చని చెప్పారు. దీని ద్వారా డబ్బు, విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు. పారిశ్రామిక అవసరాల కోసం కూడా ఈ బయోడీజిల్‌ను ఉపయోగించవచ్చని చెప్పారు. ఈ బయోడీజిల్‌కు సంబంధించిన వివరాలు 'ఎనర్జీ అండ్ ఫ్యుయెల్స్' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## 12న డబ్ల్యూజే ఐ రాష్ట్ర స్థాయి సదస్సు

**డబ్ల్యూ జే ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్**

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)



వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 12న హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ తెలిపారు. తెలంగాణ స్థానిక పత్రికలు- యాజమాన్యాలు- అక్రిడిటేషన్లు - రేట్ కార్డులో వివక్ష... డిమాండ్ల సాధన అంశాలపై ఈ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించనున్నామని, 12 వ తేదీన ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నాగోల్ లోని శుభం కన్వెన్షనలో ఈ సదస్సు జరుగుతుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అక్రిడిటేషన్ల జారీకి మార్గదర్శకాలు రూపొందిస్తున్న తరుణంలో ఈ సదస్సుకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. తెలంగాణ స్థానిక పత్రికల వాణి వినిపించేందుకు సదస్సు వేదిక కానుందని, రాష్ట్రంలో పాత్రికేయుల ఆదరణ చూరగొంటున్న డబ్ల్యూజే ఐ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మీ వంతు పాత్ర పోషించాలని కోరారు.

## ఈనెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు..అదే రోజు మంత్రి వర్గ సమావేశం




ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు ఉదయం 10 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. నాలుగు నెలల క్రితం ఏర్పడిన కూటమి ప్రభుత్వం మొదటిసారిగా పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ప్రస్తుత ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్ నవంబర్ చివరితో ముగియనుండడంతో సమావేశాల తొలిరోజే సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బడ్జెట్ సమర్పణ తరువాత, అసెంబ్లీ సమావేశాలు కనీసం పది రోజుల పాటు కొనసాగుతాయని భావిస్తున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనతో పాటు వివిధ బిల్లులను ప్రవేశపెట్టి సమావేశం ఆమోదం పొందనుంది. కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత, ఆర్థిక పరిస్థితి క్షీణించడంతో జూలైలో ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, నవంబర్ వరకు నాలుగు నెలల పాటు గవర్నర్ తాత్కాలిక బడ్జెట్‌కు ఆమోదం తీసుకున్నారు. సమావేశాల ప్రారంభం కంటే గంట ముందు మంత్రి మండలి ప్రత్యేక సమావేశం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించనుంది. మంత్రి వర్గ సమావేశంలో పూర్తిస్థాయి బడ్జెట్‌కు ఆమోదం తరువాత అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టనున్నారు. కాగా ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శనివారం రాష్ట్రగవర్నర్‌ను కలిసి బడ్జెట్‌కు సంబంధించిన ఏజెండా అంశాలను వివరించారు.

# 30 ఏండ్లలో బీజేపీ కానీ శివసేన.. ఇప్పుడు కాంగ్రెస్ ఎలా అవుతుంది..

## బీజేపీని నిలదీసిన ఉద్ధవ్ ఠాక్రే

తాము బీజేపీతో 30 ఏండ్లు మిత్రపక్షంగా కలిసి ఉన్నా గుర్తింపు కోల్పోని శివసేన, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలా ఎలా మారిపోతుందని మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి మరో వర్షన్ శివసేన అంటూ తమ పార్టీ బీజేపీ చేసిన విమర్శలపై ఆయన ఘాటుగానే స్పందించారు. ఈ నెల 20న జరిగే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన సభల్లో ఉద్ధవ్ ఠాక్రే మాట్లాడారు. 'మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారానికి వస్తున్న ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మేం బాలా సాహెబ్ బాల్ ఠాక్రే సిద్ధాంతాలను మర్చిపోయాం అంటున్నారు. కానీ నేనెప్పుడూ సిద్ధాంతాన్ని వీడలేదు. కేవలం బీజేపీనే వదిలేశా. బీజేపీకే అసలు బాలా సాహెబ్ బాల్ ఠాక్రే సిద్ధాంతాల్లేవు. 25-30 ఏండ్లుగా బీజేపీతో కలిసున్నప్పుడు బీజేపీ కాలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉన్నంత మాత్రాన కాంగ్రెస్‌లా ఎలా మారిపోతాం' అని ఉద్ధవ్ ఠాక్రే నిలదీశారు. భారీ పరిశ్రమలన్నీ మహారాష్ట్ర నుంచి గుజరాత్ రాష్ట్రానికి తరలిపోతున్నాయని ఉద్ధవ్ ఠాక్రే ఆరోపణలు గుప్పించారు. ఏక్ నాథ్ షిండే సర్కార్ అమలుచేస్తున్న లడ్కీ బహిన్ స్కీమ్' మీద విమర్శలు చేశారు. గతంలో ఒక్కొక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న బీజేపీ.. ఇప్పుడు రూ.1500 జమ చేస్తున్నదన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే ఆ మొత్తం బక్క చిక్కిపోయి 15 పైసలవుతాయన్నారు. బీజేపీ హామీలన్నీ ఇలాగే ఉంటాయని ఎద్దేవా చేశారు.







## ఒక్కరోజు ఆలస్యమైనా ప్రాథమిక హక్కులపై ప్రభావం

బెయిల్ దరఖాస్తులపై విచారణను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టే సంప్రదాయంపై సుప్రీంకోర్టు మండిపడింది. ఇటువంటి అంశాలపై నిర్ణయం తీసుకోవడంలో కనీసం ఒక రోజు ఆలస్యం జరిగినా, ప్రజల ప్రాథమిక హక్కులపై ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పింది. తన బెయిల్ దరఖాస్తును అలహాబాద్ హైకోర్టు గత ఏడాది ఆగస్టు నుంచి పెండింగ్‌లో పెట్టిందని ఓ వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పదే పదే కేసును వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. హైకోర్టులో తదుపరి విచారణ ఈ నెల 11కు వాయిదా పడిన విషయాన్ని తెలుసుకుని, అదే రోజున విచారణ జరపాలని హైకోర్టు జడ్జిని సుప్రీంకోర్టు కోరింది. రెండు వారాల్లోగా తీర్పు వెల్లడించాలని చెప్పింది.

## యెడియూరప్ప అవినీతి నిజమే!



కొవిడ్-19 సమయంలో పీపీఈ కిట్లు, మందుల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందంటూ కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత బీఎస్ యెడియూరప్పపై వచ్చిన ఆరోపణలను రిటైర్డ్ హైకోర్టు జడ్జి మైఖేల్ డీచున్హా కమిషన్ నిర్ధారించింది. యెడియూరప్ప, అప్పటి ఆరోగ్య శాఖ మంత్రి బీ శ్రీరాములుపై అవినీతి నిరోధక శాఖ చట్టం కింద చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది. ఈ కొనుగోలు వ్యవహారంలో రూ.150 కోట్ల గోల్‌మాల్ జరిగింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై విచారణకు కమిషన్‌ను నియమించింది. దీనిపై యెడియూరప్ప స్పందిస్తూ ఇవన్నీ కాంగ్రెస్ రాజకీయ ఉద్దేశంతో చేపట్టిన కక్ష సాధింపు చర్యలని అన్నారు. దర్యాప్తులో నిజం బయటపడుతుందని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై ఆరోగ్య శాఖ మంత్రి గుండూరావు స్పందిస్తూ కొవిడ్‌తో ఒక పక్క ప్రజలు చనిపోతున్నా, దానిని అక్రమార్జనకు అప్పటి బీజేపీ ప్రభుత్వం వినియోగించుకుందని విమర్శించారు. దీనిపై విచారణ ప్రారంభిస్తామని, తక్షణం కొన్ని చర్యలు చేపడతామని చెప్పారు.

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు.. పితృస్వామ్య వ్యవస్థ అడ్డుకుంటే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు

భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్య వ్యవస్థ అడ్డుకుంటే ఇందిరాగాంధీ ప్రధానమంత్రి ఎలా అయ్యారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బెంగళూరులో సీఎంఎస్ బిజినెస్ స్కూల్ విద్యార్థులతో జరిగిన చర్చాగోష్టిలో ఆమె మాట్లాడుతూ దేశంలో స్త్రీ, పురుష వివక్ష లేదని, సమానత్వం ఉందన్నారు. మహిళలు తమ కోసం తాము నిలబడటంతోపాటు తర్కబద్ధంగా మాట్లాడితే ఏ పితృస్వామ్య వ్యవస్థ మహిళల్ని, వారి ఎదుగుదలను అడ్డుకోలేదన్నారు. అయితే, మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 21-24 ఏండ్ల మధ్య వయస్సుల గల నిరుద్యోగ యువతకు కోటి ఇంటర్న్ షిప్ లతోపాటు వారికి ఉపాధి కల్పనకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటున్నదని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈలకు మద్దతుగా పని చేస్తున్నదని తెలిపారు. ఈ రంగం నుంచే 40 శాతం కేంద్ర ప్రభుత్వ ప్రొక్యూర్ మెంట్ ఉందన్నారు. దేశంలో రెండు లక్షలకు పైగా స్టార్టప్ కంపెనీలు ఉంటే, వాటిలో 130కి పైగా యూనికార్న్‌లు అవతరించాయని, కానీ పూర్తి స్థాయిలో అవకాశాలు కల్పించలేక పోయామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇన్నోవేటర్లకు అనుకూల వాతావరణం క్రియేట్ చేయడానికి ప్రయత్నిస్తున్నదని తెలిపారు.





## మహారాష్ట్రలో 29 సీట్లలో స్నేహపూర్వక పోటీ

ఈ నెల 20న జరిగే మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రధాన పార్టీలకు 'మిత్రుల' బెడద తప్పడం లేదు. పొత్తు ఉన్నప్పటికీ 29 నియోజకవర్గాల్లో ప్రధాన కూటముల మధ్య స్నేహపూర్వక పోటీ కొనసాగుతున్నది. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) 21 సీట్లలో ఈ స్నేహపూర్వక పోటీ ఎదుర్కోవడం ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా నాండేడ్ ఉత్తర సీట్‌కు కాంగ్రెస్ నుంచి అబ్దుల్ గఫార్, శివసేన (యూబీటీ) నుంచి సంగీతా పాటిల్ నువ్వా నేనా అని పోటీ పడుతున్నారు. మహాయుతి కూటమికి కూడా ఆరు స్థానాల్లో స్నేహపూర్వక పోటీ తప్పలేదు.

## జీపీఎస్ సిగ్నల్స్ తారుమారు

దక్షిణ కొరియాను కవ్వించేందుకు ఉత్తర కొరియా మరో ఎత్తుగడ వేసింది. మొన్నటివరకు చెత్త బెలూన్లను ప్రయోగించిన కిమ్ సర్కార్, తాజాగా జీపీఎస్ సిగ్నల్స్‌ను తారుమారు చేయటాన్ని ఎంచుకుంది. సరిహద్దులో గత రెండు రోజులుగా ఉత్తర కొరియా నుంచి విడుదలవుతున్న జీపీఎస్ సిగ్నల్స్.. దక్షిణ కొరియాకు తలనొప్పిగా మారాయి. దక్షిణ కొరియాకు చెందిన పలు విమాన, నౌకా ప్రయాణాలకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. దీనిపై ఆ దేశ మిలటరీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తారుమారు చేసిన జీపీఎస్ సిగ్నల్స్‌తో తమ దేశ విమాన సర్వీసులు, పశ్చిమ సముద్రంలో నడుస్తున్న ఓడల ప్రయాణాల్లో సమస్యలు తలెత్తాయని, ఇకనైనా ఈ కవ్వింపు చర్యల్ని ఆపాలని దక్షిణ కొరియా హెచ్చరించింది. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే దానికి ఆ దేశం బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది.





## కోడలును టీవీ చూడనీయక పోవడం క్రూరత్వం కాదు: కోర్టు

అత్తింటి వారు కోడలును టీవీ చూడనీయకపోవడం, కార్పెట్‌పై పడుకోమనడం, పొరుగు వారిని కలవనీయకపోవడం వంటివి క్రూరత్వం కాదని కోర్టు పేర్కొంది. భర్త, అతడి కుటుంబ సభ్యులకు దిగువ కోర్టు విధించిన శిక్షలను కొట్టివేసింది. మహారాష్ట్రకు చెందిన ఒక మహిళ అత్తింటి వారిపై ఆరోపణలతో భర్తను వీడి పుట్టింటికి చేరింది. 2002 మే 1న ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. కాగా, ఆ మహిళను భర్త, అత్తమామలు వేధించారని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారు. టీవీ చూడనీయలేదని, గుడికి వెళ్లనీయలేదని, పొరుగు వారిని కలవనీయలేదని, కార్పెట్‌పై పడుకోబెట్టారని, తెల్లవారుజామున 1.30 గంటకు సరఫరా అయ్యే మంచి నీరు తెప్పించారంటూ పలు ఆరోపణలు చేశారు. ఈ వేధింపులు భరించలేని ఆమె ఆత్మహత్య చేసుకుని చనిపోయిందంటూ ఫిర్యాదు చేశారు. విచారణ జరిపిన ట్రయిల్ కోర్టు ఆ మహిళ భర్త, అతడి కుటుంబ సభ్యులకు జైలు శిక్ష విధించింది. అయితే ట్రయిల్ కోర్టు తీర్పును బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్‌లో వారు సవాల్ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ వాఘ్వాసే నేతృత్వంలోని సింగిల్ బెంచ్ ధర్మాసనం వారి పిటిషన్‌పై విచారణ జరిపింది. భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 498%ూ% ప్రకారం క్రూరత్వ నేరం కింద ఆరోపించిన ఈ చర్యలు తీవ్రమైనవిగా పరిగణించలేమని కోర్టు తెలిపింది. ఇంటి వ్యవహారాలకు సంబంధించిన ఇవి శారీరక, మానసిక క్రూరత్వం కిందకు రావని పేర్కొంది. మరోవైపు మహిళ ఆత్మహత్యకు రెండు నెలల ముందు భర్త, అత్తింటి వారితో ఆమెకు ఎలాంటి మాటలు, రాత పూర్వకంగా కమ్యూనికేషన్ వంటివి లేవని కోర్టు గుర్తు చేసింది. దీంతో వారి క్రూరత్వం వల్లనే ఆమె ఆత్మహత్య చేసుకున్నదన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఈ నేపథ్యంలో భర్త, అతడి కుటుంబ సభ్యులకు దిగువ కోర్టు విధించిన శిక్షలను బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ కొట్టివేసింది.

## విదేశీ విద్యార్థులకు కెనడా షాక్

భారత్ సహా 14 దేశాల విదేశీ విద్యార్థులకు కెనడా షాకిచ్చింది. విద్యార్థులకు వేగంగా స్టడీ వీసా ఇచ్చేందుకు 2018లో ప్రారంభించిన స్టూడెంట్ డైరెక్ట్ స్ట్రీమ్(ఎస్‌డీఎస్) విధానాన్ని కెనడా ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో పాటు నైజీరియా విద్యార్థులకు వేగంగా వీసా కల్పించే నైజీరియా స్టూడెంట్ ఎక్స్‌ప్రెస్(ఎన్ఎస్ఈ) విధానాన్ని కూడా ఆపేసింది. 'విద్యార్థులందరికీ దరఖాస్తు ప్రక్రియలో సమాన అవకాశాన్ని, పారదర్శక విధానాన్ని, సానుకూల విద్యా అనుభవాన్ని అందించేందుకు ఎస్‌డీఎస్, ఎన్ఎస్ఈ కార్యక్రమాలను తక్షణం నిలిపివేస్తున్నాం.' అని కెనడా ప్రభుత్వం ప్రకటించింది. ఇక నుంచి విద్యార్థులంతా సాధారణ స్టడీ పర్మిట్ విధానం ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని, అంతర్జాతీయ విద్యార్థులను స్వాగతిస్తూనే ఉంటామని పేర్కొన్నది. ఎస్‌డీఎస్, ఎన్ఎస్ఈ కింద శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల లోగా దరఖాస్తు చేసుకున్న వారిని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించింది. ఆర్థికపరమైన సవాళ్లు, ఆరోగ్య వ్యవస్థపై ఒత్తిడి, పెరుగుతున్న జీవనవ్యయం, ఇండ్ల లభ్యత తగ్గిపోవడం వంటి కారణాలతో దేశంలోకి వలసలను తగ్గించేందుకు కెనడా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. ఎస్‌డీఎస్ విధానం రద్దు చేయడం కెనడాకు వెళ్లి చదువుకోవాలనుకునే భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపనుంది.

# ఆకాశ నౌక.. పునరాగమనం!

తిమింగళం ఆకారంలో హైడ్రోజన్ వాయువుతో నిండిన బెలూన్ ద్వారా సుదూర ప్రాంతాలకు మనుషులను, సరుకులను రవాణా చేయడానికి వినియోగించే విహంగ నిర్మాణమే ఎయిర్‌షిప్. గాలి కంటే తక్కువ బరువు ఉండే హైడ్రోజన్ వాయువును ఎయిర్‌షిప్ బెలూన్‌లో తొలుత వాడేవారు. అయితే, హైడ్రోజన్‌కు మండే స్వభావం ఎక్కువగా ఉండటంతో ఆ తర్వాత హీలియంను వినియోగించారు.

### మళ్లీ తెర మీదకు ఇలా..

వాతావరణంలోకి విడుదలవుతున్న కర్బన ఉద్గారాల కారణంగా భూతాపం పెరిగిపోతున్నది. 2.5 శాతం కర్బన ఉద్గారాలు విమానాల కారణంగానే విడుదల అవుతున్నట్టు నివేదికలు చెప్తున్నాయి. ఈ ఉద్గారాల కారణంగా వాతావరణ మార్పులు జరిగి ధ్రువప్రాంతాల్లో మంచు కరిగి, సముద్ర జలాలు వేడెక్కి జీవావరణానికే ముప్పు వాటిల్లే దుస్థితి దాపురించింది. ఈ క్రమంలోనే విమానాల స్థానంలో ముఖ్యంగా కార్గో విమానాలకు ప్రత్యామ్నాయంగా ఎయిర్‌షిప్‌లను తీసుకురావాలని శాస్త్రవేత్తలు కసరత్తు ప్రారంభించారు.

### సవాళ్లూ లేకపోలేదు

ఎయిర్‌షిప్‌ల వాడకంలో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. అందులో మొదటిది వీటిలో ఇంధనంగా వాడే హీలియం లభ్యత. భూమిపై హీలియం లభ్యత తక్కువగా ఉన్నది. 1 కిలో సరుకును మోయడానికి 1 క్యూబిక్ మీటర్ హీలియం అవసరమవుతుంది. దీనికి రూ. 3 వేల వరకూ వెచ్చించాల్సి రావొచ్చు. ఇది ఖర్చుతో కూడుకొన్న వ్యవహారం. ఇక మరో ప్రధాన సమస్య.. సరుకు రవాణా జరిగేప్పుడు ఎలాంటి అవాంతరాలు కలుగనప్పటికీ, సరుకును ఎయిర్‌షిప్‌లోకి ఎక్కించడం, దించడం సమయంలో సదరు వాహకనౌక బరువును సమతుల్యంతో (బ్యాలెన్స్‌డ్‌గా) నిలపగలగాలి. లేకపోతే అది కూలిపోయే ప్రమాదం ఉన్నది. వేగం కూడా ఇంకో సమస్యగా మారింది. అయితే, వీటికి తగిన పరిష్కారాలను కనుగొనే పనిలో ఉన్నట్టు పలువురు నిపుణులు చెప్తున్నారు.



### రేసులో కంపెనీలు

సరికొత్త ఎయిర్‌షిప్‌ల తయారీకి ఇప్పటికే పలు కంపెనీలు సిద్ధమయ్యాయి. ఫ్రాన్స్‌కు చెందిన ఫ్లయింగ్ వేల్స్ అనే కంపెనీ ఫ్లయింగ్ క్రేన్ పేరిట 200 మీటర్ల పొడువున్న ఎల్‌సీఏ60టీ హీలియమ్ ఎయిర్‌షిప్‌ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకొచ్చింది. రాకెట్ విడి భాగాలు, పవర్‌లైన్ టవర్లు, టర్బైన్ బ్లేడ్లు, ఏజెన్సీ ఏరియాలకు తాత్కాలిక దవాఖాన భవనాలు, కర్మాగారాలకు అడవుల నుంచి కలప తదితర రవాణాకు దీన్ని వినియోగిస్తున్నారు. ఏరోస్ అనే మరో కంపెనీ కూడా ఈ తరహా ఎయిర్‌షిప్‌నే అందుబాటులోకి తీసుకొచ్చింది.

### నిషేధం అలా..

1937 మే 6న అమెరికాలో 'హిండెన్‌బర్గ్ ఎయిర్‌షిప్ ప్రమాదం' జరిగింది. ఈ ఘటనలో 36 మంది మరణించారు. హైడ్రోజన్ గ్యాస్ లీకవ్వడం, అప్పుడే ఎలక్ట్రోస్టాటిక్ డిశ్చార్జీ సిస్టమ్‌లో చిన్న నిప్పురవ్వలు ఏర్పడటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటన జరిగిన తర్వాత ఎయిర్‌షిప్‌ల వినియోగాన్ని పెద్దమొత్తంలో తగ్గించారు. అలాగే విమానాలతో పోలిస్తే వేగంలో ఎయిర్‌షిప్‌లు వెనుకబడటంతో క్రమంగా ఇవి కనుమరుగయ్యాయి.

# సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి.



## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి...

### జిల్లా కలెక్టర్ అభిలాష.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ నవంబర్ 09)**

జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సంద్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే నవంబర్ 08, 09 (అనగా శని, ఆదివారాలు) న అన్ని పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటరుగా నమోదు, పేరు, చిరునామా, తదితర వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే తమ అభ్యంతరాలను అధికారులకు ఆధారాలతో తెలుపవచ్చునన్నారు. జనవరి 01, 2025 నాటికి 18 ఏండ్లు నిండబోవు యువతి యువకులు ఫారం నెంబర్ 6 తో ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చునన్నారు. కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేయుటకు ఫారం-6, ఓటరు జాబితాలో అభ్యంతరాలకు ఫారం-7, జాబితాలో మీ చిరునామా, సవరణలు చేయుటకు ఫారం-8 ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అంతకుముందు పాఠశాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు, ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీరు అందించాలని, మరుగుదొడ్లకు అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రత్న కళ్యాణి, బూత్ స్థాయి అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓలకు కూడా ప్రభుత్వ వాహనం కేటాయించాలి,

### ఉద్యోగులకు పిఆర్సి ప్రకటించాలి - స్టేట్ టీచర్స్ యూనియన్

**ప్రజాతీర్పు , 9 నవంబర్ 2024 , బీర్పూర్ వార్తా**

**( రమేష్ వంగల - బ్యూరో ఇంచార్జి జగిత్యాల )**

మండల విద్యాధికారిగా అటు పర్యవేక్షణ బాధ్యతలు, నోడల్ ఆఫీసర్ గా, గ్రామ స్పెషల్ ఆఫీసర్ గా విధులు వంటి అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎంఈఓ లకు కూడా ప్రభుత్వ వాహన సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బీర్పూర్ మండలంలో స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,భైరం హరికిరణ్ మాట్లాడుతూ ఎంపీడీవోలకు, తహసిల్దార్లకు ప్రభుత్వ వాహన సౌకర్యం ఇతర అలెవెన్స్ లు చెల్లుస్తున్నట్టే ఎంఈఓ లకు కూడా అలాంటి సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగేరాష్ట్ర ప్రభుత్వ , ఉద్యోగ ఉపాధ్యాయులకు ఒకటి జులై 2023 నుండి రావాల్సిన పిఆర్సి వెంటనే ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు కూడా ప్రజాక్షేత్రంలో భాగమేనని వారి సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.పెరుగుతున్న ధరలకు కనుగుణంగా న్యాయంగా రావలసిన పి.ఆర్.సి ప్రకటన ఆలస్యం చేయడం అన్యాయం అన్నారు.ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఎస్జీటీలకు సైతం ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.ఉద్యోగులకు ఉచిత హెల్త్ కార్డులు జారీ చేయాలన్నారు.పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పేరి మంజునాథ్, గుండెల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవి వృద్ధాశ్రమానికి వాటర్ కూలర్ బాహూకరణ

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 9)**

కరీంనగర్ లోని మానేరు వంతెన సమీపంలో ఉన్న వాసవి వృద్ధాశ్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు శనివారం చేయుతనందించారు. వృద్ధుల సౌకర్యార్థం 35 వేల విలువైన 80 లీటర్ల సామర్థ్యం గల వాటర్ కూలర్ ను లయన్స్ క్లబ్ ప్రతినిధులు బహూకరించారు. పీడీజీ చిదుర సురేష్ కుమారుడు చిదుర సాయి సుమంత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాటర్ కూలర్ అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు తోచిన సహాయం అందించడంలోనే తృప్తి ఉంటుందని, పేదలకు సేవ చేసేందుకు తమ లయన్స్ క్లబ్బు ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రజలంతా సామాజిక సేవ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కోరారు. తమ సంస్థ పరంగా రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు విస్తృతంగా చేపడు తామని పేర్కొన్నారు. ప్రజలు బాగుంటేనే సమాజం బాగుంటుంది సమాజం బాగుంటేనే దేశం బాగుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు ముక్క శరత్ కృష్ణ ప్రధాన కార్యదర్శి మ్యాడం శివకాంత్, కోశాధికారి బట్టు వినోద్, పీడీజీ చిదుర సురేశ్ లయన్ లేడీ చిదుర భావన సురేష్, పీఆర్సి పెద్ద విద్యాసాగర్, లయన్ గుడిసె రాజు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### సర్వే ప్రక్రియను ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలి...

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ నవంబర్ 09 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి సమగ్ర కుటుంబ సర్వేపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రత్యేక కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి ఉప ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వేకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు, కలెక్టర్ లతో చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని సూచించారు. మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారని జిల్లా కలెక్టర్లును, ఎన్యూమరేటర్లు ను ఉప ముఖ్య మంత్రి అభినందించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియతో యావత్తు దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నదని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వే ప్రక్రియలో ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఆయా మంత్రులు, ఎమ్మెల్యేలు భాగస్వాములు అయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సమాచారం సేకరణ వలన అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని ప్రతి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామ, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు సర్వే ప్రక్రియ ను నిరంతరం పరిశీలిస్తూ సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, సర్వే కు ముందు రోజు గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి డిఆర్ఓ రత్నాకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, అంబాజీ, శ్రీనివాస్, మోహన్ సింగ్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, ఏడి సర్వే, లాండ్ రికార్డ్ రాథోడ్ సుదర్శన్, మున్సిపల్ కమిషనర్లు ఖమర్ అహ్మద్, రాజేష్ కుమార్, మనోహర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రులందరి పక్షాన శాసన మండలిలో తన గొంతు వినిపిస్తా

### పట్టభద్రులందరు ఓటు హక్కును ఎన్రోల్మెంట్ చేయించుకోవాలి

### పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య,

**సిద్దిపేటజిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,:**

గ్రాడ్యుయేట్స్ అందరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎన్రోల్మెంట్ చేయించుకుని వినియోగించు కోవాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య కోరారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరోనా సమయంలో కూడా నిరుద్యోగుల, ప్రవేటు ఉద్యోగుల గురించి లెక్చరర్ల ఫోరం ఎంతో కృషి చేసిందన్నారు. ప్రైవేటు జూనియర్, డిగ్రీ కళాశాలల, ప్రవేట్ పాఠశాలల పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై గత 18 సంవత్సరాల నుండి నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. యజమాన్య సమస్యలు, అధ్యాపక సమస్యలు పరిష్కార కావాలంటే రాజకీయాలకు అతీతంగా ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తెలిపారు. నిరుద్యోగ ఉపాధ్యాయ, అధ్యాపక, స్వచ్ఛంద సంస్థల, వివిధ కుల సంఘాల మద్దతు కూడా ఉందన్నారు. నిరుద్యోగ ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై త్వరలోనే ఒక మేనిఫెస్టో రూపొందించి విడుదల చేస్తానన్నారు. పట్టభద్రులందరి పక్షాన శాసన మండలిలో తన గొంతు వినిపిస్తానని, తనను ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టభద్రుల ఓటరు నమోదు గడువు పెంపు నవంబర్ 23 నుండి డిసెంబర్ 9 వరకు ఓటరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేష్ యాదవ్, టిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింగపాక కైలాష్, టిఎల్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు ,చిక్కుడు మహేష్, వెంకటేశ్వర్లు, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతి లేకుండా సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకున్న వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,,,**

సిద్దిపేట, గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులు ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 06 వాహనాలకు సైరన్స్ తీసివేయడం జరిగింది.ప్రభుత్వ అనుమతి లేనిది సొంత వాహనాలకు పోలీస్ సైరన్ బిగించవద్దుఈ సందర్భంగా సిద్దిపేట, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్ మురళి ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ మేడం ఆదేశానుసారం ఈరోజు సిద్దిపేట గజ్వేల్ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా వారి యొక్క సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నారని సమాచారం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఆరు వాహనాలను గుర్తించి సైరన్ తీసివేయడం జరిగింది.ఇంకా కొన్ని వాహనాలకు ఉన్నట్లు సమాచారం ఉంది సంబంధిత వాహన యజమానులు పోలీస్ సైరన్ తీసివేయాలని సూచించారు. లేనియెడల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ జగదీశ్వర్, హెడ్ కానిస్టే బుళ్ళ రఘు, కుమార్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.





## మూడుచింతల పల్లీ మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి

**మూడుచింతల పల్లీ ప్రజా తీర్పు ప్రతినిధి:-**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మూడుచింతల పల్లీ మండలంలోని జగన్ గూడ లో ఎన్యుమరేటర్లు నిర్వహిస్తున్న కుటుంబాల వివరాల సేకరణను శనివారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు. అదే మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలోని వరి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తనిఖీ చేశారు. అనంతరం ఎంసి పల్లి లో నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయ నూతన నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పరిశీలించారు.



## గౌతమ్ నగర్ డివిజన్ రామంజనేయ నగర్‌లో RCC పైప్ లైన్ పనులు ప్రారంభం

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని రామంజనేయ నగర్ లో 22 లక్షలు వ్యయంతో RCC పైప్ లైన్ పనులను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మరియు అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో Ghmc అధికారులు మరియు వాటర్ వర్క్స్ అధికారులు మరియు గౌతమ్ నగర్ డివిజన్ నాయకులు మరియు మహిళా నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడతపై హుజూరాబాద్‌లో హై డ్రామా

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

## కౌశిక్ రెడ్డి అరెస్టు... విడుదల

## పెనుగులాటలో అస్వస్థతకు గురైన కౌశిక్ రెడ్డిని ఆసుపత్రికి తరలింపు

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**



దళిత బంధు పథకానికి సంబంధించి రెండవ విడత నిధులను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని... ఒక విధంగా చెప్పాలంటే హుజురాబాద్ ప్రాంత దళితులను ఈ ప్రభుత్వం మోసగిస్తున్నదని పేర్కొంటూ స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన కార్యక్రమం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. దళిత బంధు రెండవ విడత నిధులు ఎవరికైతే మంజూరు కాలేదో వారందరూ తమ తమ దరఖాస్తులతో హుజురాబాద్ లోని తన నివాసానికి వచ్చినట్లయితే ఆ దరఖాస్తులను స్వీకరిస్తానని రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చిన విషయం విధితమే. అందులో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బాధిత దళిత కుటుంబాలు శనివారం మధ్యాహ్నం కౌశిక్ రెడ్డి నివాసానికి పెద్ద ఎత్తున తరలి రావడంతో పోలీసులు సైతం అక్కడ అధికంగా మోహరించారు. కేవలం దరఖాస్తుల స్వీకరణ మాత్రమే ఉంటుందని భావించగా నియోజకవర్గ నలుమూలల నుండి తరలివచ్చిన వందల మంది మహిళలు పట్టణం నడిబొడ్డున గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడే దరఖాస్తులు స్వీకరించాలని... మీరు మా వెంట రావాలని పట్టుబట్టడంతో కౌశిక్ రెడ్డి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు బయలుదేరడంతో పోలీసులు అడుగడుగున అడ్డుపడే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ దళిత మహిళలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా పోలీసులను నిలువరిస్తూనే కౌశిక్ రెడ్డికి సెక్యూరిటీగా చుట్టూ చేరి ప్రభుత్వానికి వ్యతిరేకంగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా... అలాగే పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులకు వ్యతిరేకంగా మహిళలు నినాదాలు చేయడంతో అంబేద్కర్ కూడలి వద్ద గంటన్నర పాటు హైడ్రామా నడిచింది. ఒక దశలో పరిస్థితి చేయి దాటి పోతుందని అంతా భావించారు. కౌశిక్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నింపాదిగా మెట్ల ద్వారా సగం వరకు దిగివచ్చి ఆపై క్రిందికి దూకడంతో ఏం జరుగుతుందో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. పోలీసులకు దళిత మహిళలకు మధ్య చాలాసేపు తోపులాట జరిగింది. అప్పటికే అంబేద్కర్ కూడలి నుండి వరంగల్ రోడ్డు వైపు... అలాగే కరీంనగర్ రోడ్డు వైపు... ఇటు జమ్మికుంట రోడ్డు వైపు ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. ఈ దశలో ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక పోలీసులు కౌశిక్ రెడ్డిని బలవంతంగా కారులో ఎక్కించడానికి ప్రయత్నించగా చాలాసేపు దళిత మహిళలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పోలీసులు అరెస్టు చేసి ఆ మరుక్షణమే విడుదల చేయడంతో ఆయనను దళిత మహిళలు... టిఆర్ఎస్ శ్రేణులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తనను పోలీసులు చంపే ప్రయత్నం చేశారని... తనపై దాడి చేశారని... తనను దూషించారని... ఒక శాసనసభ్యుడునని పరిగణించకుండా తన పట్ల దారుణంగా వ్యవహరించారని ఆసుపత్రిలో కౌశిక్ రెడ్డి మీడియాతో పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదని... హుజురాబాద్ నియోజకవర్గం దళితుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తున్నదని ఎమ్మెల్యే కౌశిక్ ఈ సందర్భంగా ఆరోపించారు. పోలీసులు తనపై దాడి చేసిన సందర్భంగా తన చేతికి బలంగా దెబ్బలు తగిలాయని... ఇలాంటి ఎన్ని ఘటనలు ఎదురైనను హుజురాబాద్ దళితుల కోసం తాను భరిస్తానని... రెండవ విడత దళిత బంధు నిధులు మంజూరయ్యే వరకు పోరాడుతూనే ఉంటానని.. ఉద్యమాలు చేయడం తనకు కొత్త కాదని... ప్రజల సమస్యల విషయంలో తాను నిరంతరం ముందుండి ప్రభుత్వాన్ని నిలదీస్తానని ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి శపథం చేశారు. ఇదిలా ఉండగా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం కౌశిక్ రెడ్డిని ప్రత్యేక వాహనంలో పోలీసులు వెంటరాగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించే వరకు హుజరాబాద్ లో ఒక రకమైన ఉద్రిక్త వాతావరణం కొనసాగింది. హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలియగానే నియోజకవర్గం నలుమూలల నుండి టిఆర్ఎస్ శ్రేణులు... ఆ పార్టీ ప్రజాప్రతినిధులు... మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలిరావడంతో అంబేద్కర్ కూడలి వద్ద ఏదో బహిరంగ సభ జరుగుతున్నదా అన్న వాతావరణం కనిపించింది. కరీంనగర్ ఆసుపత్రికి కౌశిక్ రెడ్డిని తరలించిన విషయం తెలియగానే ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ బాబు సైతం తక్షణమే తన హుస్నాబాద్ పర్యటనను రద్దు చేసుకొని కరీంనగర్ ఆసుపత్రికి చేరుకొని కౌశిక్ ని పరామర్శించారు వైద్యులను పిలిపించి సరైన చికిత్స చేయాలని గంగుల కమలాకర్... సతీష్ బాబులు ఆదేశించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించినను... రెండవ విడత దళిత బంధు నిధులు రావడంలేదని ప్రశ్నించినను ఈ ప్రభుత్వం పోలీసులు చేత ప్రజలు చేస్తున్న నిరసన కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతున్నదని... ప్రజల చేత ఎన్నుకోబడిన కౌశిక్ రెడ్డి లాంటి శాసనసభ్యుల పట్ల కూడా ఈ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని గంగుల కమలాకర్... సతీష్ బాబులు వేరువేరుగా విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆరోపించారు. కాగా హుస్నాబాద్ నియోజకవర్గంలో సైతం రెండవ విడత



దళిత బంధు నిధులను తక్షణమే విడుదల చేయాలని... లేకపోతే దళితుల ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని ఈ సందర్భంగా సతీష్ బాబు ప్రకటించారు.

**కౌశిక్ పై దాడిని ఖండించిన కేటీఆర్.. హరీష్ రావులు**

హుజురాబాద్ లో పోలీసులు స్థానిక శాసనసభ్యుడైన పాడి కౌశిక్ రెడ్డి పై దాడి చేయడం పట్ల టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్... మాజీ మంత్రి... సిద్దిపేట శాసన సభ్యులైన హరీష్ రావులు హైదరాబాదులో తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దళిత బంధు నిధులను 12 లక్షల కు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఆ మాటే మాట్లాడడం లేదని... అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దాటవేత విధానాలను అనుసరిస్తున్నదని ఈ సందర్భంగా కేటీఆర్ హరీష్ రావులు ఆరోపించారు హుజురాబాద్ లో రెండవ విడత దళిత బంధు నిధులు ప్రతి ఒక్కరికి అందే వరకు కౌశిక్ రెడ్డి చేసే పోరాటానికి తాము అండగా ఉంటామని... పార్టీ కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రెండవ విడత నిధులను మంజూరు చేయగా ప్రస్తుతం ఆ డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో ఫ్రీజై ఉన్నప్పటికీ వారి డబ్బును వారికి ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి 10 నెలలు కావస్తున్నప్పటికీ చేతకావడం లేదని హరీష్ రావు దుయ్యబట్టారు. ఏది ఏమైనా హుజూరాబాద్ లో జరిగిన పోలీసుల అమానుష చర్యను తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని... కౌశిక్ రెడ్డి త్వరగా కోలుకోవాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు కేటీఆర్ హరీష్ రావులు ఎక్స్ లో పోస్ట్ చేశారు.









## రైతులంతా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి

**ఎండపల్లి, నవంబర్ 09 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

రైతులంతా తమ ధాన్యాన్ని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక- జితేందర్ రెడ్డి సూచించారు. శనివారం ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ ( వెల్గటూర్, ఎండపల్లి ) మండలంలోని పాత గూడూర్, గొడిసెలపేట, పైడిపల్లి, పడకల్, అంబారిపేట, శాఖాపూర్, రాంనూర్, సంకనపల్లి, కోటిలింగాల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి స్థానిక నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులంతా ధాన్యం విక్రయించే క్రమంలో దళారీ వ్యాపారుల చేత మోసపోకుండా, మద్ధతు ధరతో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి, ప్రభుత్వం అందజేసే సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి, గోలి రత్నాకర్, ఏఎంసి వైస్ చైర్మన్ అనుమాల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలందర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ లు పోలోజు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, జూపాక ప్రవీణ్, సప్ప లింగయ్య, కడారి సత్తయ్య, దూడ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగు తిరుపతి గౌడ్, వడ్కాపురం రవి, పూదరి రమేష్, సందీప్ రెడ్డి, సోమిశెట్టి రమేష్ , గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్ , ముచ్చర్ల కొమురయ్య యాదవ్, మన్నె జితేందర్, ,శ్రావణ్ రెడ్డి, ముచ్చర్ల కొమురయ్య యాదవ్, దుర్గయ్య, కుశనపెల్లి లక్ష్మణ్, గోపు పోచయ్య యాదవ్, వన్నెల నరసింహారెడ్డి, దావుల శశి, బోరకుంట రాజయ్య, నిమ్మ సుధాకర్, రాపాక రాయ కోటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి మృతి బాధాకరం

### 33 శాతం మహిళా రిజర్వేషన్ కోసం పోరాడిన మహా నాయకురాలు

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు

**( ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 9)**



బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మెట్ పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కొమిరెడ్డి జ్యోతి 1998వ సంవత్సరం మెట్ పల్లి నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారని తెలిపారు. ఆమె ఏఐసీసీ సభ్యురాలుగా కూడా పనిచేశారని పేర్కొన్నారు. 33% మహిళా రిజర్వేషన్ కోసం గతంలోనే ఢిల్లీలో ధర్నా నిర్వహించారని గుర్తు చేశారు. ఈ విషయంలో మహిళలను చైతన్య పరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారని కొనియాడారు. జ్యోతి 14 నెలల పాటు ఎమ్మెల్యే పదవిలో ఉండి మెట్ పల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన మహా నాయకురాలు అని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని, మహిళల సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేశారని తెలిపారు. న్యాయవాద వృత్తిలో కొనసాగిన కొమిరెడ్డి జ్యోతి ఆ రంగంలోనూ మంచి పేరు సంపాదించారని గుర్తు చేశారు. కొమిరెడ్డి జ్యోతి ఆత్మ కు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి వెలిచాల రాజేందర్ రావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆరోగ్య ఉసిరి

చలికాలంలో వచ్చే ఆరోగ్య సమస్యల్లో.. జలుబు, దగ్గు ముందుంటాయి. ఉసిరికాయలు.. వీటికి సమర్థంగా చెక్ పెడుతాయి. ఇందులో విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు పుష్కలం. ఇవి శ్వాసనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. విటమిన్ సి.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. జలుబు, దగ్గును దూరం చేస్తుంది.చలి వాతావరణంలో చర్మం పొడిబారుతుంది. అయితే, ఉసిరిలో ఉండే విటమిన్ సి, ఎ.. చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఫలితంగా చర్మం పొడిబారడం తగ్గుతుంది. మృదువుగా తయారవుతుంది. వృద్ధాప్య ఛాయలనూ తగ్గిస్తుంది.జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఉసిరిని మించిన ఔషధం లేదు. ఇందులోని విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు జుట్టుకు కావాల్సిన పోషణనిస్తాయి. వెంట్రుకలు రాలిపోకుండా కాపాడుతాయి. జుట్టును బలంగా, మెరిసేలా చేయడంలో ఉసిరి ముందుంటుంది.శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ను తొలగించడంలో ఉసిరి సాయపడుతుంది. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీవక్రియల వేగం పెంచుతుంది.ఉసిరిలో ఫైబర్ ఎక్కువ, కేలరీలు తక్కువగా ఉంటాయి. దాంతో బరువు తగ్గాలని అనుకునేవారికి మంచి ఫలితాలు అందిస్తుంది. ఉదయాన్నే ఉసిరిని తీసుకుంటే.. కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది.

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

చందానగర్ డివిజన్ పరిధిలోని KSR ఎనక్లేవ్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన WASH & GO CAR Detailing స్టూడియో ను గౌరవ మియాపూర్ ACP శ్రీ నర్సింహ రావు , సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన గౌరవ PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ కార్యక్రమంలో నిర్వహకులు సౌజన్య , నాయకులు అన్వర్ షరీఫ్, దాత్రి నాథ్ గౌడ్, కనికి రెడ్డి, కాజా ,రామారావు, చంద్రశేఖర్, సందీప్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు:**

శిల్పారామం మరియు హైదరాబాద్ అస్సాం అసోసియేషన్ "లూయిటోఫ్పోరియా" ప్రముఖ దివంగత గాయకులూ శ్రీ భూపేన్ హజారికా కి అస్సాం వాసులు శ్రద్ధాంజలి నిర్వహించారు. అస్సాం జానపద నృత్యాలు, శ్రీ భూపేన్ హజారికా రచించిన , పాడిన పాటలను ఆలపించారు. అస్సాం సాంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు.



# మహారాష్ట్రలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే



## మహేశ్వరం నియోజకవర్గం మీడియా కో - ఆర్డినేటర్ గా కప్పాటి పాండురంగా రెడ్డి

**మహేశ్వరం నియోజకవర్గం**
**(ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

టీపీసీసీ మీడియా మహేశ్వరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గా ఉద్యమనాయకుడు, రాజీకయానుభవం కలిగి సమర్థవంతంగా పనిచేయగలిగిన సీనియర్ రాజకీయ నాయకుడు కప్పాటి పాండురంగా రెడ్డి ని మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చినగారి లక్ష్మారెడ్డి గారు నియమించారు. శుక్రవారం కెఎల్అర్ గారు తన క్యాంప్ కార్యాలయం లో ముఖ్యనాయకుల సమావేశం అనంతరం పాండురంగా రెడ్డికి నియామక పత్రం అందజేసారు. ఈ సందర్భంగా కెఎల్అర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా మీడియా ఇంచార్జీగా సమర్థవంతంగా పని చేయగల సామర్థ్యం వున్న నాయకుడు పాండురంగా రెడ్డి అని అన్నారు. ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధితో ప్రభుత్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రభుత్వ పథకాల పట్ల, ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజలకు ఉండే అపోహలను నివృత్తి చేస్తూ చిత్తశుద్ధితో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా మిడియా కోఆర్డినేటర్ ప్రముఖ పాత్ర పోషించాలని కెఎల్అర్ గారు పాండురంగా రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమం లో పిసిసి మాజీ ఉపాధ్యక్షుడు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, మర్యాద మురళీదర్ రెడ్డి, సభావత్ క్రిష్ణా నాయక్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటి సభ్యులు మదుసూదన్ రెడ్డి, డిసిసి ప్రదాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి, ఎగ్గిడి క్రిష్ణవకురుమ, కౌన్సిలర్ యాదన్న రాజునాయక్,మదన్ పాల్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి,బాబురావు,పాండుగౌడ్, సభావట్ గణేష్ నాయక్, మహేందర్ కురుమ కౌన్సిలర్ జంగయ్య, మహిళా నాయకురాల్లు పద్మక్క, సమతక్క, అమృత నాయుడు,జగదీశ్వర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నోట్ల రద్దుకు ఎనిమిదేళ్లు

న్యూఢిల్లీ : 2016 నవంబర్ 8వ తేదీ గుర్తుందా? ఆ రోజే ప్రధాని నరేంద్ర మోడీ పెద్ద నోట్ల రద్దును ప్రకటించారు. ఇది జరిగి ఎనిమిది సంవత్సరాలు గడిచినప్పటికీ ఆ చేదు అనుభవాలు ఇంకా వెంటాడుతూనే ఉన్నాయి. పెద్ద నోట్ల రద్దు పేరుతో రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం అంతకంటే పెద్దది అయిన రూ.2000 నోటును ప్రవేశపెట్టింది. ఇది మొదటి నుండీ విఫల ప్రాజెక్టేనని నిపుణులు తేల్చారు. పెద్ద నోట్ల రద్దుపై అధికార పార్టీలో కానీ, చివరికి క్యాబినెట్‌లో కానీ చర్చించలేదు. ఈ ప్రణాళికలో తప్పిదాలు ఉన్నాయని రిజర్వ్‌బ్యాంక్ డైరెక్టర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినా ఎవరూ పట్టించుకోలేదు.పెద్ద నోట్ల రద్దును, దాని పరిణామాలను ఇంకా ప్రజలు మరచిపోలేదు. అవి ఇప్పటికీ వారికి చేదు జ్ఞాపకాలే. పెద్ద నోట్లను జమ చేసేందుకు లేదా మార్చుకునేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో బ్యాంకుల వద్ద బారులు తీరారు. దేశంలో ఆర్థిక కార్యకలాపాలు దాదాపుగా నిలిచిపోయాయి. టోకెన్ల వంటి పురాతన కరెన్సీలను ప్రవేశపెట్టారు. కొత్త కరెన్సీ నోట్ల జారీలో అవినీతి చోటుచేసుకుంది. తగిన సన్నాహక చర్యలు తీసుకోకుండానే ప్రభుత్వం హడావిడిగా చేపట్టిన చర్య సమస్యలను సృష్టించింది. దీంతో ధ్వంసం చేసేందుకు సిద్ధంగా ఉన్న పాడైపోయిన కరెన్సీ నోట్లను ఆర్‌బీఐ తిరిగి చెలామణిలోకి తేవాల్సి వచ్చిన పరిస్థితి వచ్చింది.

**ఆర్థికవేత్తలు ఏమన్నారు?**

పెద్ద నోట్ల రద్దు కారణంగా అనేక మంది ఉద్యోగాలు పోగొట్టుకున్నారు. ఆర్థిక వృద్ధి కుంటుపడింది. ప్రారంభంలోనే రఘురామ్ రాజన్, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, అమర్త్యసేన్ వంటి ఆర్థికవేత్తలు ఈ నోట్ల రద్దును గట్టిగా వ్యతిరేకించారు. వివిధ కోణాలలో దానిని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దు వాంఛనీయం కాదని వారందరూ స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఈ చర్యను 'వ్యవస్థీకృత, చట్టబద్ధమైన దోపిడీ' అని అభివర్ణించారు. అమర్త్యసేన్ 'నిరంకుశ చర్య' అన్నారు.

**బ్యాంకింగ్ వ్యవస్థపై ఒత్తిడి**

పెద్ద నోట్ల రద్దు కారణంగా అనధికారిక రంగం బాగా దెబ్బతిన్నది. చిన్న, మధ్య తరహా సంస్థలన్నీ ఆర్థికంగా నష్టపోయాయి. జిడిపి వృద్ధి మందగించింది. ఉపాధి కల్పన జరగలేదు. డిమాండ్ లేకపోవడంతో ఉత్పత్తి కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఏదేమైనా పెద్ద నోట్ల రద్దు లక్ష్యం నెరవేరలేదు. రద్దయిన నోట్లలో చాలా వరకూ తిరిగి వచ్చాయని ఆర్‌బిఐ చెబుతున్నప్పటికీ నల్లధనం మాత్రం బయటికి రాలేదు. పెద్ద నోట్ల రద్దు ప్రక్రియ బ్యాంకింగ్ వ్యవస్థపై కూడా తీవ్రమైన ఒత్తిడి తెచ్చింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను బ్యాంకులలో డిపాజిట్ చేసేందుకు లేదా మార్చుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన వ్యవధి తక్కువగా ఉండడంతో బ్యాంకులు కూడా ఏమీ చేయలేక చేతులెత్తేసిన పరిస్థితి. సుమారు రెండు నెలల పాటు ఏ బ్యాంక్ వద్ద చూసిన బారులు తీరిన జనమే కన్పించారు.

**డిజిటల్ లావాదేవీలు జరిగినా**

పెద్ద నోట్లు రద్దు చేయాలన్న ఆకస్మిక నిర్ణయం ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపింది. ఆర్థిక వృద్ధి రేటు నాలుగు సంవత్సరాల కనిష్ట స్థాయి 6.7 శాతానికి చేరింది. పారిశ్రామిక కార్యకలాపాలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద నోట్ల రద్దుతో నగదు లావాదేవీలు గణనీయంగా తగ్గిపోయాయని ఆర్‌బిఐ చెప్పుకుంది. కానీ ఇది కూడా అర్ధసత్యమే. పెద్ద నోట్ల రద్దు జరిగిన వెంటనే వినియోగ వస్తువుల అమ్మకాలు ఒక్కసారిగా 40 శాతం మేర పడిపోయాయి. గృహోపకరణాల మార్కెట్‌లో 80 శాతం వరకూ నగదు లావాదేవీలే జరిగాయి.డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ప్రకటించిన పథకాలు, పెద్ద నోట్ల రద్దు ప్రభావాన్ని తగ్గించలేకపోయాయి.

### ఆరు గ్యారంటీల అమలుపై తెలంగాణలో పాదయాత్ర చేసే దమ్ముందా

### తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఎప్పుడో మర్చిపోయారు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

### కరీంనగర్ లో కార్యకర్తలతో కలిసి 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించిన కేంద్ర మంత్రి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 9)**




తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహారాష్ట్రకు పోయి పచ్చి అబద్దాలు వల్లిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజలకిచ్చిన హామీల అమలు, రుణ మాఫీ, 6 గ్యారంటీలపై తెలంగాణలో ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించి సభ్య సమాజానికి ఏ సంకేతాలు పంపుతున్నారని నిలదీశారు. ఆనాడు నక్సలైట్లు కాంగ్రెస్ నాయకులను కూడా దారుణంగా చంపిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. శనివారం కరీంనగర్ లోని మమతా థియేటర్ లో బీజేపీ కార్యకర్తలు, ఏబీవీపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ 'జితేందర్ రెడ్డి' సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన సినిమా హీరో రాకేశ్ వర్రె, దర్శక, నిర్మాతలు, సినిమా యూనిట్ సభ్యులను అభినందించారు. అనంతరం వారితో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.తాను చిన్నప్పుడు చదువుకునే సమయంలో దేశం కోసం బలిదానాలు చేసిన ఏబీవీపీ విద్యార్థుల చరిత్రను తెలుసుకున్నట్టు చెప్పారు. జితేందర్ రెడ్డి బలిదానంతో వేలాది మంది పుట్టుకొచ్చారు. నక్సలైట్లు చంపుతారని తెలిసినా ఏనాడూ ఏ కార్యకర్త భయపడలేదు. నమ్మిన సిద్ధాంతం, ధర్మం కోసం పోరాడిన చరిత్ర ఏబీవీపీదే అన్నారు. దేశంలో ఏ నాయకులు జాతీయ జెండా కోసం బలిదానం కాలేదు. జాతీయ జెండా కోసం బలిదానమైన వ్యక్తులు మిలటరీ సైనికులు. ఏబీవీపీ కార్యకర్తలు మాత్రమే అన్నారు. జితేందర్ రెడ్డి బాడీలో బుల్లెట్లు దిగిన తరువాత 'భారత్ మాతాకీ జై' నినాదం. అంత గొప్ప వ్యక్తి చరిత్రను సినిమాగా నిర్మించడం గొప్ప విషయం. జితేందర్ రెడ్డి డెడ్ బాడీని పోస్ట్ మార్టం చేస్తే రక్తం కంటే బుల్లెట్లే ఎక్కువ బయట పడ్డాయని ఆనాడు డాక్టర్లు చెప్పారంటే అర్థం చేసుకోండి. ఆనాడు జితేందర్ రెడ్డి, సామ జగన్ మోహన్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, జయానంద్ మాదిరిగా వేలాది మంది కార్యకర్తలు ప్రాణత్యాగం చేశారు. రవీందర్ రెడ్డి చొరవ, మంచి ఆలోచనవల్ల ఇవాళ జితేందర్ రెడ్డి చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. కార్యకర్తలకు, ప్రజలకు స్పూర్తినిచ్చే సినిమా. ప్రతి ఒక్కరూ జితేందర్ రెడ్డి మాదిరిగా దేశం కోసం, ధర్మం కోసం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారు. జితేందర్ రెడ్డి స్పూర్తితోనే మాలాంటి ఎందరో కార్యకర్తలుగా మారి పోరాటాలు చేస్తున్నారు అన్నారు.మంచి ఆలోచనలున్న ప్రతి ఒక్కరూ, దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న వాళ్లంతా జితేందర్ రెడ్డి సినిమాను చూడాలని కోరుతున్నా. సినిమాలో నటించిన ప్రతి ఒక్కరికీ, టెక్నీషి యన్లకు జాతీయ వాదులందరి తరపున క్రుతజతలు తెలియజేస్తున్నా. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ మావోయిస్టు భావజాలమున్న వాళ్లకు విద్యా కమిషన్ లో చోటు కల్పించడం సిగ్గు చేటు. నక్సలైట్ భావజాలమున్న వారివల్లే ఎంతో మంది జితేందర్ రెడ్డి లాంటోళ్లు చనిపోయారు. మరి రేవంత్ రెడ్డి సర్కార్ ఏ సంకేతాలు పంపుతోంది? నక్సలైట్ల చేతిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా బలైపోయారు. విద్యా కమిషన్ లో నక్సలైట్ భావజాలమున్న వాళ్లను విద్యా కమిషన్ లో చోటు కల్పించడం ద్వారా వారి త్యాగాలను కూడా వృధా చేశారని ఆరోపించారు. . ఇది ఏ మాత్రం మంచి పద్ధతి కాదని అన్నారు. రేవంత్ సర్కార్ కూడా తక్షణమే కమిషన్ ను రద్దు చేసి కొత్త వారికి ఛైర్మన్, సభ్యులుగా అవకాశం కల్పించాలని కోరారు. 6 గ్యారంటీలు, రుణమాఫీపై నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల విపరీతమైన వ్యతిరేకత వచ్చింది. అందుకే నివేదికను బయటపెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ వెనుకాడుతోంది. ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీకి హర్యానాలో కర్రు కాల్చి వాతపెట్టారు. ఈసారి మహారాష్ట్రలో కూడా అదే జరగబోతోందని అన్నారు. కేసీఆర్ సర్కార్ తెలంగాణ లోని ఒక్కో కుటుంబంపై లక్ష రూపాయలకు పైగా అప్పు చేసి దోచుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు మించి అప్పులు చేస్తూ ప్రజలను బిచ్చగాళ్లను చేస్తోందని సంజయ్ ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రజలు కేసీఆర్ ను ప్రజలెప్పుడో మర్చిపోయారు. అందుకే ఫాంహౌజ్ కే పరిమితమైందని పేర్కొన్నారు. ఎన్నికలప్పుడే బయటకొచ్చే కేసీఆర్ లాంటి నాయకుడిని తెలంగాణ సమాజం లీడర్ గా భావించదు. వరదలొస్తే బయటకు రాలే. రైతులు అరిగోస పడుతుంటే రాలే. నిరుద్యోగులు రోడ్డున పడితే రాలే.. 6 గ్యారంటీలను అమలు చేయకుండా మోసం చేస్తే రాలే.. కానీ కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తడు... తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ఇక ఎన్నడూ నమ్మదని అన్నారు. కేసీఆర్ పాలనను తలుచు కుంటేనే ప్రజల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నయ్ అన్నారు.

## ఆస్కార్ స్థాయి రాజకీయ నటన కౌశిక్ రెడ్డిది-ప్రణవ్.

### దళిత బంధు రెండవ విడత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.

### రాజకీయ పబ్బం గడుపుకోవడానికే కౌశిక్ డ్రామాలు

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రతినిధి హుజూరాబాద్**



తన రాజకీయ స్వలాభం కోసం దళితులను అడ్డుపెట్టుకొని కౌశిక్ రెడ్డి డ్రామాలు చేస్తున్నాడని, ఎమ్మెల్యేగా అతను శనివారం ప్రవర్తించిన తీరు రాజకీయాల్లో దిగజారుడుతనానికి నిదర్శనమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తు స్వీకరణతో పేరుతో పక్కా పథకం ప్రకారం డ్రామా ఆడాడని,రెండవ విడత దళిత బంధు ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదని అన్నారు.దళిత బంధు రావడానికి ప్రభుత్వ పెద్దలతో ఇప్పటికే అనేకమార్లు సంప్రదింపులు చేశామని,దళితుల జోలికి వస్తే ఊరుకోమని తీవ్రంగా హెచ్చరించారు.భారాసా పార్టీ వారు నడుపుతున్న డ్రామా కంపెనీలో కౌశిక్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని, రెండేళ్ల పాటు ఎమ్మెల్సీ,విప్ గా అధికారంలో ఉండి దళిత బంధు ఎందుకు ఇవ్వలేదు అనే ప్రశ్నకు ఇప్పటికి సమాధానం లేదని అన్నారు.ఎమ్మెల్యే పదవిలో ఉన్న వ్యక్తి పోలీస్ అధికారుల పట్ల వ్యవహరించిన తీరు బాధాకరమని ఇలాంటి చిల్లర వేషాలు వేసి హుజురాబాద్ ప్రజల గౌరవాన్ని తగ్గిస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి,టిపిసిసి ఎస్సీ సెల్ అట్రాసిటీ రాష్ట్రఇంఛార్జి తిప్పారపు సంపత్,కొలుగురి కిరణ్,సంధమల్ల బాబు, లావణ్య, పూదరి రేణుక,పర్లపల్లి నాగరాజు, సుంకరి రమేష్, ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుగులేని శక్తిగా భారతీయ జనతా పార్టీ

### మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ నవంబర్ 9)**


ప్రపంచంలోనే భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా , దాదాపు 10 కోట్ల 50 లక్షల సభ్యులు కలిగిన ఏకైక పార్టీగా అవతరించిందని మాజీ శాసనసభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కరీంనగర్ లోని ఎల్ఐసి భవన్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ బిజెపి సుపరిపాలనను ప్రజలంతా అర్థం చేసుకొని , పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు 30 లక్షల పైచిలుకు సభ్యత్వ నమోదు జరిగిందని, ఇందులో కరీంనగర్ జిల్లా టాప్ ప్లేస్ లో ఉందన్నారు. నాయకులు కార్యకర్తల , పోలింగ్ బూత్ స్థాయి బాధ్యుల సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. మళ్లీ 2030 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉండదని, అందుకే సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలన్నారు. అలాగే యాక్టివ్ మెంబర్షిప్, సంస్థగత ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయాలన్నారు. పార్టీ మెంబర్షిప్ కోసం కృషి చేసిన వారికే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సమావేశంలో మాజీ శాసనసభ్యురాలు బోడిగే శోభ మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు మాజీ మేయర్ డి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి బత్తులవెంకన్న పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి గుర్రాల వెంకటరెడ్డి జానపట్ల స్వామి జిల్లా మండల బాధ్యులు సభ్యత్వ నమోదు కోఆర్డినేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





## ఢిల్లీలో కాల్పుల కలకలం

న్యూఢిల్లీ : 10 నిమిషాల వ్యవధిలోనే ఈశాన్య ఢిల్లీలో రెండు వేరువేరు ప్రాంతాల్లో కాల్పుల ఘటనలు జరగడం ఆందోళన కలిగించింది. ముగ్గురు వ్యక్తులు ఈ కాల్పులకు తెగించారు. ఈ కాల్పుల్లో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తెల్లవారు జామున 1 గంటల ప్రాంతంలో ముందుగా కబీర్ నగర్ ప్రాంతంలో స్కూటర్‌పై వెళుతున్న నదీమ్ అలియాస్ బాబీ అనే వ్యక్తిపై నిందితులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులతో నదీమ్‌తో పాటు సమీపంలో ఉన్న షానవాజ్ అనే వ్యక్తికి కూడా గాయాలయ్యాయి. తరువాత నిందితులు నదీప్ స్కూటర్ మీదనే అక్కడ నుంచి పరారయ్యారు. 10 నిమిషాల వ్యవధిలోనే పక్కనే ఉన్న జ్యోతినగర్‌లోని ఒక ప్రదేశానికి వెళ్లి రాహుల్ అనే వ్యక్తి ఇంటిపై కాల్పులు జరిపారు. అయితే ఈ రెండో ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. కాగా కాల్పుల జరిగిన సమాచారం తెలుసుకున్న కబీర్ నగర్ చేరుకుని గాయాలతో ఉన్న నదీమ్, షానవాజ్‌ను ఆసుపత్రికి తరలించారు. నదీమ్ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. షానవాజ్‌కు చికిత్స అందిస్తున్నారు.



# ఆర్థికం.. మందగమనం

## పడిపోతున్న పట్టణ వినిమయం
## పెరుగుతున్న కుటుంబ రుణ భారాలు
## హెచ్చు వడ్డీ రేట్లతో ఒత్తిడి
## స్టాక్ మార్కెట్ల కుదేలు..



భారత ఆర్థిక వ్యవస్థలో మందగమనం ఛాయలు కొట్టచ్చినట్లు కనబడుతున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక వేగంగా వృద్ధి చెందుతోన్నామని బిజెపి పాలక వర్గాల ప్రచారానికి.. వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశంలోని పట్టణ ప్రజల్లో వినియమం తగ్గడం, కార్పొరేట్ల ఆదాయాల్లోనూ పతనం చోటు చేసుకుంటుంది. అధిక వడ్డీ రేట్లు, హెచ్చు పన్నులకు తోడు కుటుంబ రుణ భారాలు పెరిగిపోతూ.. వ్యక్తిగత రుణాలు చెల్లించలేని పరిస్థితులు పెరుగుతున్నాయి. వెరసీ ఈ ప్రభావం కార్పొరేట్ కంపెనీల అమ్మకాలపై పడుతోంది. దీంతో ఇటీవల సెప్టెంబర్ త్రైమాసికంలో అనేక కంపెనీల ఆదాయాలు భారీగా పడిపోయాయి. మరోవైపు దలాల్ స్ట్రీట్ అమ్మకాల ఒత్తిడితో బెంబెలెత్తుతోంది. స్టాక్ మార్కెట్లలో పండుగ వాతావరణం ఆవిరై మదుపర్లు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ పరిణామాలన్నీ మాంద్యానికి సంకేతాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మధ్యతరగతి కొన లేరు..**

ఆదాయాలు తగ్గడంతో పట్టణ వినిమయం భారీగా పడిపోతోంది. ముఖ్యంగా అధిక వడ్డీ రేట్లు, హెచ్చు ద్రవ్యోల్బణంతో చిన్న మొత్తాల రుణాలు పొందిన వారు తిరిగి సకాలంలో చెల్లించలేకపోతున్నారు. ఉద్యోగులు, కార్మికుల వేతనాల్లోనూ పెంపుదల అంతంత మాత్రమే ఉంటుంది. సెప్టెంబర్ త్రైమాసికంలో విత్తయేతర కార్పొరేట్ కంపెనీలు తమ సిబ్బంది వేతన వ్యయాలను 0.8 శాతమే పెంచాయి. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో 1.2 శాతం పెంపుదల ఉంది. దీని ప్రభావాలు ఇప్పుడు అన్ని రంగాలపై కనబడుతోందని నెస్లే ఇండియా సిఇఒ సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. ప్రీమియం వినియోగం బలంగానే ఉన్నప్పటికీ.. మధ్యస్థ విభాగంలో ఒత్తిడి నెలకొందన్నారు. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో తమ అమ్మకాల్లో కేవలం 1.4 శాతం పెరుగుదల మాత్రమే ఉందన్నారు. గత రెండేళ్లలో ఇదే అత్యల్ప వృద్ధి రేటు అన్నారు. పండగ సీజన్‌లో స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యువి) విభాగంలో అమ్మకాలు పడిపోయి 7 లక్షల కార్లు నిల్వ ఉండిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మైక్రోఫైనాన్స్ రుణాల జారీలోనూ పతనం పెరిగి ఒది. ఈ పరిణామాలు మధ్యతరగతి ప్రజల్లో ఆదాయాల పతనాన్ని, మందగమనాన్ని స్పష్టం చేస్తున్నాయి.

**జిడిపి డౌన్..**

ప్రపంచంలోనే వేగంగా పెరుగుతోన్న ఆర్థిక వ్యవస్థగా చెప్పుకుంటున్న భారత్‌లో అన్ని రంగాల కంపెనీల్లో మందగమనం వైరస్ క్రమంగా పుంజుకుంటుంది. బజాజ్ ఆటో, మారుతి సుజుకి, హిందుస్తాన్ యూనిలీవర్, నెస్లే తదితర సహా చిన్న బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్‌సిలు ఆదాయాలను కోల్పోతున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో 8.2 శాతం వృద్ధిని నమోదు చేసిన భారత్ ప్రస్తుత 2024-25 తొలి త్రైమాసికంలో జిడిపి 6.7 శాతానికి పరిమితమయ్యింది. రెండో త్రైమాసికంలో వృద్ధి రేటు అంచనాలను 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గిస్తూ ఆర్‌బిఐ అంచనా వేసింది. 2024-25లో 7.2 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. భారత వృద్ధి 6.5 శాతానికి పరిమితం కావొచ్చని గోల్డ్‌మాన్ సాచే అంచనా వేసింది.

**వాహన అమ్మకాలు డీలా..**

ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులకు ప్రధాన గీటురాయిగా చూసే వాహన అమ్మకాల్లోనూ పతనం చోటు చేసుకుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అక్టోబర్ 28న వెల్లడించిన రిపోర్ట్ ప్రకారం.. ఎఫ్‌ఎడిఎ గణంకాలను ఉదహరిస్తూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో వాహన అమ్మకాలు 2.3 శాతం తగ్గాయని వెల్లడించింది. రెండో త్రైమాసికంలో పట్టణ అమ్మకాల్లో తగ్గుదలనే ప్రధాన కారణమని పేర్కొంది. మరోవైపు ఎఫ్‌ఎంసిజి అమ్మకాల పెరుగుదల 2.8 శాతానికి క్షీణించాయి. ఈ రంగం గతేడాది ఇదే త్రైమాసికంలో 10.1 శాతం వృద్ధిని సాధించింది.

**దలాల్ స్ట్రీట్‌లోనూ నిరాశలు..**


గడిచిన నెల రోజులుగా దలాల్ స్ట్రీట్‌పై బేర్ పంజా కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో రిటైల్ ఇన్వెస్టర్లు భారీ నష్టాలను చవి చూస్తున్నారు. భారత మార్కెట్ నుండి భారీగా ఎఫ్‌ఐఐలు తరలిపోవడమూ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు నిదర్శనం. బెర్న్‌స్టెయిన్ ఇండియా స్ట్రాటజీ రిపోర్ట్ ప్రకారం.. "నిఫ్టీ 100లోని కంపెనీలు దాదాపు 48 శాతం తమ అంచనాలను కోల్పోయాయి. ఇది మార్చి 2020 తర్వాత అత్యధికం. ఇప్పుడు మార్కెట్లలో ఉత్సాహం (పార్టీ) ముగుస్తోంది. నిఫ్టీ 50 ఆల్‌టైం గరిష్టాల నుంచి 10 శాతం పతనమయ్యింది. ఇది మొత్తం ఆర్థిక వ్యవస్థతో ఏమి జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ఓ కారణం. భారత్‌లోని హెచ్చు ద్రవ్యోల్బణం, తక్కువ వేతనాల పెరుగుదల మార్కెట్లపైనా ప్రతిబింబిస్తుంది. గతంలో ఏడాదికి 30 శాతం రాబడిని అందుకున్న ఇన్వెస్టర్లు వచ్చే ఏడాది ఒక్క అంకె స్థాయిలోనే రాబడి పొందే అవకాశం ఉంది." అని బెర్న్‌స్టెయిన్ రిపోర్ట్ పేర్కొంది.

**రెండంకెల్లో షేర్ల పతనం**

ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న బలహీనతల నేపథ్యంలో దలాల్ స్ట్రీట్‌లో దిగ్గజ కంపెనీల షేర్లు బేర్‌మంటున్నాయి. నిఫ్టీ50లో ఆల్‌టైం గరిష్టాలను చవి చూసిన స్టాక్స్ నేల చూపులు చూస్తున్నాయి. కొన్ని స్టాక్స్ అథోపాతాలానికి పడిపోతున్నాయి. దీంతో వీటిల్లో పెట్టుబడులు పెట్టిన సగటు రిటైల్ ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు. కొత్త పెట్టుబడులు పడిపోతున్నాయి. నవంబర్ 4 నాటి మార్కెట్ వివరాల ప్రకారం పరిశీలిస్తే అనేక కంపెనీల షేర్లు రెండంకెల స్థాయిలో క్షీణించాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ ఈ ఏడాది ఆల్‌టైం గరిష్ట స్థాయి రూ.3,435 వద్ద నమోదు కాగా.. 16 శాతం పతనమై రూ.2,897కు పడిపోయింది. ఆసియన్ పేయింట్స్ స్టాక్ 15 శాతం విలువ కోల్పోయి రూ.2,915 వద్ద నమోదయ్యింది. ఇండుస్‌ఇండ్ బ్యాంక్ ఏకంగా 37 శాతం, మారుతి సుజుకి 19 శాతం, హీరో మోటో కార్ప్ 23 శాతం, టాటా మోటార్స్ 30 శాతం, యాక్సిస్ బ్యాంక్ 15 శాతం, హిందుస్థాన్ యూనిలీవర్ 17 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 11 శాతం, నెస్లే ఇండియా 19 శాతం, టిసిఎస్ 14 శాతం చొప్పున నష్టపోయాయి.

**డిమాండ్ లేమీ..**

గడిచిన రెండున్నరేళ్లలో ఆర్‌బిఐ ఒక్క సారి కూడా వడ్డీ రేట్లను తగ్గించలేదు. అంతక్రితం వరుసగా 2.50 శాతం మేర పెంచి రెపోరేటును 6.50 శాతానికి చేర్చింది. దీంతో రుణ గ్రహీతలపై తీవ్ర భారం పడుతోంది. మరోవైపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్ట్ కాలంలో భారత సరుకుల ఎగుమతుల్లో కేవలం 1.1 శాతం పెరుగుదల మాత్రమే ఉంది. ఇది ఉద్యోగాల కల్పనకు ఏమాత్రం సరిపోదు. గడిచిన రెండు త్రైమాసికాల్లో డిమాండ్ లేమితో సిమెంట్, ఇనుము, ఉక్కు, రసాయనాల లాంటి ప్రధాన రంగాలు ప్రతికూల వృద్ధిని చవి చూడటం ఆందోళనకరం. తయారీ రంగంలోనూ డిమాండ్ సన్నగిల్లింది. ఏడాది క్రితంతో పోల్చితే వినియోగదారుల్లో విశ్వాసం సన్నగిల్లిందని అనేక సర్వేలు చెబుతున్నాయి. ఈ పరిణామాలు ఆర్థిక వ్యవస్థలో తీవ్ర ప్రమాద ఘంటికలను మోగిస్తున్నాయని స్పష్టమవుతోంది.




# నయా మాల్.. క్వర్టీ కీబోర్డ్.. ఐఫోన్‌తో!




స్మార్ట్‌ఫోన్ వచ్చి ఎన్నేళ్లయినా.. టచ్‌స్క్రీన్‌పై ఉన్న క్వర్టీ కీబోర్డుపై టైప్ చేయడం కాస్త చాలెంజింగ్‌గానే అనిపిస్తుంది. కొన్నిసార్లు ఒక కీని నొక్కితే మరొకటి ప్రెస్ అవుతుంది. అందుకే గతంలో ఫిజికల్ క్వర్టీ కీ ప్యాడ్ ఉన్న ఫోన్‌లు సందడి చేశాయి. కానీ, ఈ మధ్యకాలంలో కీప్యాడ్ కనిపించకుండా పోయింది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ మరో కొత్త అవతార్‌తో మన ముందుకు రాబోతున్నది. అదీ ఫోన్ కవర్ రూపంలో ముస్తాబై! క్లిక్స్ అనే కంపెనీ ఐఫోన్ 16 సిరీస్‌తో ఈ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. చిత్రంలో మాదిరిగా ఐఫోన్‌ని ఫిజికల్ కీబోర్డు ఉన్న కవర్‌లో ఉంచితే చాలు.. ఫోన్ బ్లూటూత్‌తో కీబోర్డుకి కనెక్ట్ అవుతుంది. అంతే.. ఇక కంపోజింగ్ ఎక్కడైనా ఎక్సటర్నల్ క్వర్టీ కీబోర్డుతోనే చేసేయొచ్చు. 'కీ'ల మధ్య దూరాన్ని పెంచడంతో కంపోజింగ్ సులభం అవుతుంది. చాటింగ్, బ్రౌజింగ్‌ని ఇంకా ఎఫెక్టివ్‌గా చేయొచ్చు.

**సోలో యూట్యూబరా!? ఫాలో అయిపోండి!**

ట్రావెల్ వ్లాగ్స్.. కుకింగ్ వీడియోలు.. లేదా మరేదైనా కంటెంట్‌ని చేస్తూ యూట్యూబర్‌గా రాణించే ప్రయత్నం చేస్తున్నారా? అయితే, వీడియోల్లో మీ వాయిస్‌ని క్లిస్టర్ క్లియర్‌గా వినిపించేలా ఈ టైప్-సీ మైక్రోఫోన్‌ని వాడొచ్చు. పోర్ట్రోనిక్స్ సంస్థ దీన్ని తయారుచేసింది. నాయిస్ క్యాన్సిలేషన్‌తో మీ మాటల్ని స్పష్టంగా వినిపించేలా రికార్డు చేస్తుంది. 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో పనిచేస్తుంది. అంటే.. టైప్-సీ ప్లగ్ ఇన్‌ని ఫోన్‌కి కనెక్ట్ చేయాలి. తర్వాత ఫోన్ సెట్టింగ్స్‌లోని 'ఓటీజీ కనెక్షన్'ని ఎనేబుల్ చేయాలి. అంతే.. తర్వాత మైక్రోఫోన్ పవర్ ఆన్‌చేస్తే చాలు. గ్రీన్ లైట్ స్టేబుల్‌గా వెలుగుతుంది. దాని అర్థం మైక్రోఫోన్ ఫోన్‌కి కనెక్ట్ అయినట్టు అన్నమాట. ఇక మీరు రికార్డింగ్ మొదలుపెట్టొచ్చు. మైక్ పైన ఉన్న హై క్వాలిటీ స్పాంజ్ చిన్న చిన్న శబ్దాల్ని అడ్డుకుంటుంది. 360 డిగ్రీల కోణంలో మైక్ వాయిస్‌ని గ్రహిస్తుంది. దీంతో మాటల్లో ఎలాంటి హెచ్చుతగ్గులూ ఉండవు. 30 మీటర్ల దూరం నుంచి కూడా వైర్‌లెస్ ట్రాన్స్‌మిషన్ ద్వారా ఈ మైక్ పనిచేస్తుంది. దీంతో వీడియోల చిత్రీకరణ సులభం అవుతుంది.

**ఎటు కదిలితే అటే..**

జీవితంలో ముఖ్యమైన సందర్భాల్ని షూట్ చేసి పెట్టుకోవడం ఒకప్పుడు.. ఇప్పుడు అలా కాదు. ప్రతిరోజూ పండగే.. అందుకే ప్రతి మూమెంట్‌నీ సేవ్ చేస్తున్నాం. ఈ క్రమంలోనే ఫోన్‌తోపాటు షూటింగ్‌కు అనువైన గ్యాడ్జెట్‌లు వినూత్నంగా పుట్టుకొస్తున్నాయి. వాటిలో ఇప్పుడు సరికొత్తగా ముస్తాబై వచ్చిందే.. ఈ ట్రాక్ స్టాండ్! ఇది 'ఆటో ట్రాకింగ్ సిస్టమ్'తో పనిచేస్తుంది. అంటే, ఫోన్‌ని డాకింగ్ స్టాండ్‌కి సెట్ చేస్తే చాలు. ఫేస్, శరీర కదలికల ఆధారంగా 360 డిగ్రీల కోణంలో మన వెంటే కదులుతుంది. మీరు ఎటు వెళ్తే అటే తిరుగుతూ షూట్ చేస్తుంది. ఫోన్‌ని అడ్డంగానే కాదు.. నిలువుగానూ తిప్పేస్తుంది. వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే క్రమంలో ఈ ట్రాకింగ్ స్టాండ్‌ని వాడొచ్చు. సింగిల్ బటన్‌తో ఆటో ట్రాకింగ్ స్టాండ్‌ని ఆన్/ఆఫ్ చేయొచ్చు. ఒకసారి ఫుల్ చార్జ్ చేస్తే సుమారు 5 గంటలు పనిచేస్తుంది.

**ఫ్రెండ్లీ లైట్స్.. ఎక్కడైనా ఆల్ సెట్!**

అవసరం ఎప్పుడు ఎలా వస్తుందో చెప్పలేం. వాటిలో లైట్స్ ఒకటి. అందుకే చార్జింగ్ లైట్స్‌ని బ్యాక్ అప్‌గా పెట్టుకుంటాం. మీరు కూడా ఎక్కడైనా అనువుగా వాడుకునేలా ఏవైనా చార్జింగ్ లైట్స్ కోసం చూస్తున్నారా? అయితే, వీటిని ప్రయత్నించొచ్చు. చూడటానికి పాతకాలం రెట్రో లుక్‌లో కనిపించినా.. ఇవి చాలా స్మార్ట్. ముద్దుగా 'ఎల్ఈడీ టెంట్ లైట్స్' అని పిలుస్తున్నారు గానీ.. వీటిని ఇంట్లో అనేక అవసరాలకు వాడేయొచ్చు. ఎక్కడైనా హుక్ చేసుకుని హ్యాపీగా పని చేసుకోవచ్చు. వీటిని యూఎస్‌బీ కేబుల్‌తో రీచార్జ్ చేయొచ్చు. ఒక్కసారి చార్జ్ చేస్తే.. 8 గంటలపాటు వెలుగుతాయి. ఫుల్ చార్జ్ అవ్వగానే గ్రీన్ లైట్ వెలుగుతుంది. హై, మీడియం, లో.. మోడ్స్‌లో లైటింగ్‌ని సెట్ చేసుకోవచ్చు. ఈ లైట్స్ ఇంట్లోనే కాకుండా ప్రయాణాల్లోనూ సౌకర్యంగా వాడొచ్చు. ట్రెక్కింగ్ లాంటివి హాబీగా ఉన్నవాళ్లు ఈ లైట్స్‌ని ట్రావెల్ బ్యాగులకు హుక్ చేసుకుని ప్రయాణించొచ్చు.

# ఐదో వారం తగ్గిన విదేశీ మారకం నిల్వలు

ముంబయి : వరుసగా ఐదో వారంలోనూ భారత విదేశీ మారకం నిల్వలు తగ్గాయి. నవంబర్ 1తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 2.7 బిలియన్ డాలర్లు తరిగి పోయి 682.1 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతకుముందు అక్టోబర్ 25తో ముగిసిన వారానికి కూడా ఫారెక్స్ నిల్వలు 3.4 బిలియన్ డాలర్లు పతనమై 634.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఫారెక్స్ రిజర్వు నిల్వల్లో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ 3.9 బిలియన్ డాలర్లు క్షీణించి 589.84 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. పసిడి నిల్వలు 1.2 బిలియన్ డాలర్లు పెరిగి 69.75 బిలియన్ డాలర్లకు చేరాయి.






# నవంబర్‌లోనూ రూ.20వేల కోట్ల ఎఫ్ఐఐలు ఔట్

ముంబయి : భారత స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపర్లు (ఎఫ్ఐఐ)లు తమ పెట్టుబడుల తరలింపును కొనసాగిస్తున్నారు. అక్టోబర్ నుంచి విక్రయాలకు దిగిన ఎఫ్ఐఐలు ప్రస్తుత మాసంలోనూ అదే బాటలో పయనిస్తున్నారు. గత నెలలో రూ.94,017 కోట్లను మార్కెట్ నుంచి బయటకు తీసుకెళ్లిన ఎఫ్ఐఐలు.. నవంబర్ మొదటి వారంలోనూ రూ.23,398 కోట్లను తరలించుకు పోయారు. కేవలం శుక్రవారం ఒక్క రోజే రూ.3,404 కోట్ల ఎఫ్ఐఐలను వెనక్కి తీసుకున్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో అక్టోబర్ ప్రారంభం నుంచి ఎఫ్ఐఐలు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. చైనా తీసుకున్న ఉద్దీపన చర్యల కారణంగా తమ అమ్మకాలను కొనసాగించారు. దీనికి తోడు కార్పొరేట్ ఫలితాలు నిరాశాజనకంగా ఉండటంతో క్రమంగా తమ పెట్టుబడులను తగ్గించుకుంటున్నారు.

# కిమ్స్ లాభం 121 కోట్లు

హైదరాబాద్: రాష్ట్రానికి చెందిన ప్రముఖ హెల్త్‌కేర్ సేవల సంస్థ కిమ్స్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.121 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.101 కోట్ల కంటే ఇది 20 శాతం అధికమని పేర్కొంది. అలాగే సమీక్షకాలంలో రూ.782 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయాన్ని ఆర్జించింది.

# ఎస్‌బిఐ ఫలితాలు ఆకర్షణీయం

## క్యూ2లో నికర లాభాల్లో 28 శాతం వృద్ధి
## నికర వడ్డీ ఆదాయం రూ.41,620 కోట్లు
## తగ్గిన మొండి బాకీలు




ముంబయి : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 28 శాతం వృద్ధితో రూ.18,331 కోట్ల నికర లాభాలు సాధించింది. రూ.15,500 కోట్ల లాభాలు ప్రకటించే అవకాశం ఉందని వచ్చిన అంచనాలకు.. మించి మెరుగైన ఫలితాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.14,330 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా.. క్రితం క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 5 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2023-24 ఇదే క్యూ2లో రూ.39,500 కోట్ల ఎన్ఐఐ ప్రకటించింది. గడిచిన సెప్టెంబర్ త్రైమాసికంలో ఎస్‌బిఐ స్థూల రుణాలు 15 శాతం పెరిగి రూ.39.2 లక్షల కోట్లకు చేరాయి. డిపాజిట్లు 9 శాతం వృద్ధితో రూ.51.17 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. క్రితం క్యూ2లో వ్యక్తిగత రుణాలు 13.66 శాతం పెరిగి రూ.7,64,141 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్, సేవింగ్ ఎకౌంట్ డిపాజిట్లు 4.24 శాతం వృద్ధితో రూ.19,65,899 కోట్లుగా ఉన్నాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 2.13 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే త్రైమాసికం ముగింపు నాటికి 2.55 శాతం ఎన్‌పిఎలు నమోదయ్యాయి. ఇదే సమయంలో 0.57 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు 0.53 శాతానికి తగ్గాయి. పారు బకాయిల కోసం రూ.4,506 కోట్ల కేటాయింపులు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రుణాల్లో 14-16 శాతం వృద్ధి ఉండొచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. అయితే డిపాజిట్లలో మాత్రం 10-11 శాతం పెరుగుదల ఉండొచ్చని.. ఇంతక్రితం ఈ అంచనా 12-13 శాతంగా ఉందన్నారు. కార్పొరేట్ల రుణాల్లో తగ్గుదల ఉండొచ్చని శెట్టి ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌సెక్యూర్డ్ రుణాల్లోనూ మందగింపు చోటు చేసుకోవచ్చన్నారు.

# హెచ్‌ఎస్‌బిసి ఇండియాతో మారుతి సుజుకి ఒప్పందం

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తమ డీలర్ల ఫైనాన్స్ సొల్యూషన్స్ కోసం హాంగ్‌కాంగ్ అండ్ షాంఘై బ్యాంకింగ్ కార్పొరేషన్ (హెచ్‌ఎస్‌బిసి) ఇండియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఈ భాగస్వామ్యంతో మారుతి సుజుకి 4,000 పైగా సేల్స్ అవుట్‌లెట్‌లో మూలధన అవసరాలను తీర్చనున్నట్లు తెలిపింది. డీలర్ భాగస్వాములకు వినూత్న ఫండింగ్ అవకాశాలను కల్పించనున్నట్లు ఆ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్థో బెనర్జీ తెలిపారు.



# దూకుడుమీదున్న టీమ్ఇండియా

## నేడు భారత్, దక్షిణాఫ్రికా రెండో టీ20 పరువు కోసం సఫారీల ఆరాటం



పొట్టి ఫార్మాట్‌లో భారత్ వరుస విజయాల ప్రస్థానం దిగ్విజయంగా కొనసాగుతున్నది. ప్రత్యర్థి ఎవరైనా సిరీస్ విజయం తమదే అన్న రీతిలో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీమ్ఇండియా దూసుకెళుతున్నది. కుర్రాళ్లతో కళకళలాడుతున్న భారత్..సఫారీలపై అదే గెలుపు జోరు కొనసాగించేందుకు సిద్ధమైంది. శాంసన్ ధనాధన్ సెంచరీకి తోడు స్పిన్నర్ల విజృంభణతో తొలి టీ20లో ఘన విజయం సాధించిన టీమ్ఇండియా..ఆదివారం పోరులోనూ అదే రీతిలో సత్తాచాటాలని చూస్తున్నది. మరోవైపు ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనుకున్న సఫారీలు సొంతగడ్డపై తేలిపోతున్నారు. కనీసం పరువైనా నిలుపుకోవాలనుకుంటున్న దక్షిణాఫ్రికా..భారత్‌కు పోటీనివ్వాలని చూస్తున్నది. నాలుగు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య ఆదివారం రెండో టీ20 పోరు జరుగనుంది. డర్బన్‌లో భారీ విజయంతో బోణీ కొట్టిన టీమ్ఇండియా అదే ఊపులో సిరీస్‌లో మరింత ముందంజ వేయాలని చూస్తున్నది. నెబెహా(పోర్ట్ ఎలిజబెత్)లోజరిగే మ్యాచ్‌లోనూ విజయం సాధించేందుకు తహతహలాడుతున్నది. సీనియర్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ, జడేజా నిష్క్రమణతో కుర్రాళ్లతో ఉన్న జట్టు టీ20ల్లో దుమ్మురేపుతున్నది. అవకాశాలను అందిపుచ్చుకుంటూ యువ క్రికెటర్లు సత్తాచాటుతున్నారు. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ సీనియర్ క్రికెటర్ సంజూ శాంసన్ డర్బన్‌లో మరో సూపర్ సెంచరీతో విజృంభించాడు. సఫారీ బౌలర్లను ఊచకోత కోస్తూ అలవోకగా పరుగుల వరద పారించాడు. కెప్టెన్ సూర్యకుమార్ మద్దతుతో తాను ఇలా ఆడుతున్నానంటూ చెప్పుకొచ్చిన శాంసన్..అదే జోరు కొనసాగిస్తే సఫారీలకు కష్టాలు తప్పకపోవచ్చు. శాంసన్‌కు తోడు సూర్యకుమార్, హార్దిక్‌పాండ్యా, తిలక్‌వర్మ, రింకూసింగ్ బ్యాట్లు ఝులిపిస్తే..భారత్‌కు మరోమారు భారీ స్కోరు సాధ్యమే. యువ ఓపెనర్ అభిషేక్‌శర్మ ఫామ్ ఆందోళన కల్గిస్తుండగా, ఆల్‌రౌండర్ రమణ్‌దీప్‌సింగ్ అరంగేట్రం చేసే అవకాశముంది. అర్ష్‌దీప్‌సింగ్ నిలకడగా రాణిస్తుండగా, అవేశ్‌ఖాన్ అడపాదడపా వికెట్లు తీస్తున్నాడు. వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ స్పిన్ తంత్రం పారితే మన ఖాతాలో మరో విజయం చేరినట్లే.

**గెలుపు గాడిలో పడేనా:**

దక్షిణాఫ్రికా నిలకడలేమితో ఇబ్బంది పడుతున్నది. సొంతగడ్డపై కూడా ఆ జట్టుకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రపంచకప్ తర్వాత వెస్టిండీస్‌తో సిరీస్‌ను 0-3తో కోల్పోయిన సఫారీలు..ఐర్లాండ్‌తో సిరీస్‌ను 1-1తో సమం చేసుకున్నారు. ఇప్పుడు సొంత ఇలాఖాలో టీమ్ఇండియాను ఎలా నిలువరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

**జట్ల అంచనా**

భారత్: శాంసన్, అభిషేక్, సూర్యకుమార్(కెప్టెన్), తిలక్‌వర్మ, హార్దిక్, రింకూసింగ్, అక్షర్‌పటేల్/రమణ్‌దీప్, అర్ష్‌దీప్‌సింగ్, రవి బిష్ణోయ్, అవేశ్‌ఖాన్, వరుణ్

దక్షిణాఫ్రికా: రికల్టన్, మార్క్మ్(కెప్టెన్), స్టబ్స్, క్లాసెన్, మిల్లర్, క్రుగర్, జాన్సెన్, సిమ్లెన్, కొట్జె, మహారాజ్, పీటర్/బార్ట్‌మన్



## టాప్‌లో ఆటమ్ చార్జర్స్

తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్‌లో 16 జట్ల మధ్య పోరు హోరాహోరీగా సాగుతున్నది. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నీలో శనివారం 3వ రౌండ్ ముగిసే సరికి ఆటమ్ చార్జర్స్ 532 పాయింట్లతో ఓవరాల్‌గా అగ్రస్థానంలో కొనసాగుతున్నది. టీమ్ దాసోస్(521), వ్యాలీ వారియర్స్(519) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. మూడో రౌండ్‌లో ఎమ్‌వైకే స్ట్రైకర్స్ అగ్రస్థానం దక్కించుకుంది.



## టైటాన్స్ అదుర్స్

ప్రొ కబడ్డీ లీగ్(పీకేఎల్)లో తెలుగు టైటాన్స్ వరుస విజయాల జోరు కొనసాగుతున్నది. శనివారం గచ్చిబౌలి స్టేడియంలో ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో టైటాన్స్ 34-33తో పుణెరి పల్టాన్‌పై అద్భుత విజయం సాధించింది. టైటాన్స్ తరఫున విజయ్ 13 పాయింట్లతో అదరగొట్టగా, స్టార్ రైడర్ పవన్ సెహ్రావత్(12) మరోసారి దుమ్మురేపాడు.

## యువ చిచ్చరపిడుగు పుట్టిన రోజు.. అదిరిపోయే కానుకిచ్చిన సెలెక్టర్లు

రంజీ జట్టులో చోటు కోల్పోయిన యువ క్రికెటర్ పృథ్వీ షా 25వ వసంతంలో అడుగు పెట్టాడు. శనివారం అతడి పుట్టిన రోజు సందర్భంగా సెలెక్టర్లు తీపి కబురు చెప్పారు. బర్త్ డే గిఫ్ట్‌గా మళ్లీ అతడిని ముంబై జట్టులోకి తీసుకున్నారు. అవును.. క్రమశిక్షణారాహిత్యం, ఫిట్‌నెస్ లేమి కారణంగా షాపై వేటు వేసిన సెలెక్టర్లు వారం రోజుల వ్యవధిలోనే మనసు మార్చుకున్నారు. దాంతో, అతడికి మరోసారి ముంబై తరఫున ఆడే అవకాశం లభించింది. టీ20 ఫార్మాట్‌లో జరుగనున్న సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీకోసం సెలెక్టర్లు 28 మంది బృందంలో షాకు చోటు దక్కింద్ది. ఫార్మాట్ స్పెషలిస్ట్ పృథ్వీ షాపై సెలెక్టర్లు మరోసారి నమ్మకం ఉంచారు. ఓపెనర్‌గా చెలరేగి ఆడే అతడికి ఐపీఎల్ మెగా వేలం ముందు సయ్యద్ ముస్తాక్ అలీ రూపంలో అవకాశం దొరికింది.



## ఆ బంతిని దాచుకోవాలనుకున్నా.. ఇప్పటికీ కనిపిస్తే ఒట్టు

అమూల్యంగా భావించే వస్తువులను భద్రంగా దాచుకుంటాం. అదే క్రికెటర్లు అనుకోండి.. తమ కెరీర్‌లో ముఖ్యమైన సందర్భాలకు సాక్ష్యమైన వాటిని పదిలంగా చూసుకుంటారు. బ్యాటర్లు అయితే.. సెంచరీ కొట్టిన బ్యాట్‌ను అపురూపంగా చూసుకుంటారు. ఇక బౌలర్లు అనుకోండి బంతిని తమ మైలురాయికి గుర్తుగా ఇంట్లోని బహుమతుల పక్కన పెట్టేస్తారు.

## ఆసీస్ 'ఏ' చేతిలో భారత్ 'ఏ' ఓటమి

మెల్‌బోర్న్: బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సన్నాహకంగా జరిగిన రెండు మ్యాచ్‌ల అనధికారిక టెస్టు సిరీస్‌లో భారత్ 'ఏ' క్లీన్‌స్వీప్ ఎదుర్కొంది. శనివారం ముగిసిన రెండో టెస్టులో ఆసీస్ 'ఏ' 6 వికెట్ల తేడాతో భారత్ 'ఏ'పై ఘన విజయం సాధించింది. నిర్దేశిత లక్ష్యాన్ని(168) ఆసీస్ 'ఏ' 4 వికె ట్లు కోల్పోయి ఛేదించింది. తొ లుత ఓవర్‌నైట్ స్కోరు 73/5 రెం డో ఇన్నింగ్స్‌కు దిగిన భారత్ 'ఏ' 223 పరుగులు చేసింది. ధృవ్ జురెల్(68) అర్ధసెంచరీతో కదంతొక్కాడు.



## శ్రీలీలా మజాకా.. పుష్ప స్పెషల్ సాంగ్ కోసం ఎంత తీసుకుంటుందో తెలుసా.?

పుష్ప2 సినిమా చిత్రీకరణ దాదాపు చివరి స్టేజ్‌కి చేరుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇందులో శ్రీలీలా నటిస్తున్నట్లు ఇప్పటికే వార్తలు వచ్చాయి. అయితే ఈ పాట కోసం శ్రీలీల భారీగా రెమ్యునరేషన్ తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా నెట్టింట వైరల్ అవుతోన్న వార్తల ప్రకారం ఈ పాట కోసం శ్రీలీల ఏకంగా.. ఏ విషయంలో కాంప్రమైజ్ కాకూడదనే ఉద్దేశంతోనే భారీ బడ్జెట్‌ను కేటాయించారు. ఇదిలా ఉంటే పుష్ప మొదటి పార్ట్‌లో స్పెషల్ సాంగ్‌కు ఎలాంటి ఆదరణ లభించే అందరికీ తెలిసిందే. సమంత నటించిన ఈ పాట దేశవ్యాప్తంగా ఓ ఊపు ఊపేసింది. అయితే ఇప్పుడు పార్ట్2లోనూ ఇలాంటి సాంగ్‌నే ప్లాన్ చేస్తున్నాడు దర్శకుడు సుకుమార్. పుష్ప2 స్పెషల్ సాంగ్‌లో ఎవరు నటించనున్నారన్న దానికి సంబంధించి ఇప్పటి వరకు చాలా పేర్లు వినిపించగా ఫైనల్‌గా శ్రీలీలను ఫైనల్ చేశారు మేకర్స్.

## లగ్గానికి టైమైంది



నూతన నిర్మాణ సంస్థ సెంచరీ రూపొందిస్తున్న తొలి చిత్రం 'లగ్గం టైమ్'. రాజేష్ మేరు, నవ్య చిత్యాల జంటగా నటిస్తున్నారు. ప్రజోత్ కె వెన్నం దర్శకుడు. కె.హిమబిందు నిర్మాత. ఇటీవల ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను యువ దర్శకుడు సాగర్ కె చంద్ర ఆవిష్కరించారు. 'పెళ్లి నేపథ్యంలో సాగే కథాంశమిది.



## ఐయామ్ వెయిటింగ్ ఫర్ మై టైమ్!

టాలీవుడ్ లో పూజాహెగ్డే కెరీర్ పీక్స్ లో ఉండగా బాలీవుడ్ కి వెళ్లిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ లో పూజాహెగ్డే కెరీర్ పీక్స్ లో ఉండగా బాలీవుడ్ కి వెళ్లిన సంగతి తెలిసిందే. అవకాశాలు రావడంతో అమ్మడు కెరీర్ నే అక్కడే ప్లాన్ చేసుకుని వెళ్లిపోయింది. అక్కడే స్థిరపడిపోవాలని ముందుకెళ్లింది.

## మొదటి పార్ట్ 2026 దివాళికి.. రెండో భాగం 2027 దివాళికి.! రామాయణ అప్డేట్..

రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి జంటగా నితిష్ తివారి తెరకెక్కిస్తున్న సినిమా రామాయణ. ఇందులో కేజియఫ్ ఫేమ్ యశ్ రావణుడిగా నటిస్తున్నారు. ఈ చిత్రంపై అధికారిక ప్రకటన వచ్చింది. సినిమా రెండు భాగాలుగా రాబోతుందని.. మొదటి పార్ట్ 2026 దివాళికి.. రెండో భాగం 2027 దివాళికి విడుదల కానుందని డిక్లేర్ చేశారు మేకర్స్. రామాయణ్ రిలీజ్ గురించి అఫీషియల్ ప్రకటన వచ్చీ రాగానే అందరికీ డార్లింగ్ ప్రభాస్ నటించిన ఆదిపురుష్ గుర్తుకొస్తోంది. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి జంటగా నితిష్ తివారి తెరకెక్కిస్తున్న సినిమా రామాయణ. ఇందులో కేజియఫ్ ఫేమ్ యశ్ రావణుడిగా నటిస్తున్నారు.



Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020